నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 27-5-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 223 పేజీలు:6 వెల: రూ.1/-

నేడు సీఎం కేసీఆర్‌తో భేటీ కానున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

హైదరాబాద్, మే26: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధమయ్యారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటం చేసేందుకు విపక్షాల మద్దతు కూడగడుతున్నారు ఢిల్లీ సీఎం. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో అరవింద్ కేజ్రీవాల్ శనివారం భేటీ కానున్నారు.

ఢిల్లీలో అధికారుల బదిలీ, పోస్టింగ్‌లపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని విపక్షాలను కేజ్రీవాల్ కోరుతున్నారు. ఈ విషయమై కేజ్రీవాల్ ఇప్పటికే వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాకరేలతో కలిసి చర్చించారు.

40,50 సీట్లలో కాంగ్రెస్ కి అభ్యర్థులు లేరు.. మంత్రి హరీశ్ రావు

నల్గొండ, మే26:నల్గొండ జిల్లా మిర్యాలగూడా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు మంత్రులు హరీశ్ రావు, జగదీష్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. తెలంగాణలో కాదు, కాంగ్రెస్ పార్టీలో పదవుల నిరుద్యోగం ఉందన్నారు. హిమాచల ప్రదేశ్ సీఎం ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు..వాస్తవాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు. హిమాచల్ ప్రదేశ్ నుండి ఎంతో మంది ఇక్కడికి వచ్చి బతుకుతున్నారు.. నువ్వు మాకు నీతులు చెప్పకు, ఇక్కడ నేర్చుకొని వెళ్లు అన్నారు. 40,50 సీట్లలో కాంగ్రెస్ కి అభ్యర్థులు లేరన్నారు మంత్రి హరీశ్ రావు. మూడోసారి వచ్చేది ముమ్మాటికీ బి ఆర్ ఎస్ పార్టీనే అన్నారు. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు కొందరు. అభివృద్ధి అనే అస్త్రాన్ని ప్రయోగించాలన్నారు. విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో ఏం జరగకుండానే ఎందుకు అవార్డులు వచ్చాయి.పంచాయతీల్లో 38 శాతం అవార్డులు వచ్చాయి.మిషన్ భగీరథ, అటవీ అభివృద్ధి, విద్యుత్ శాఖ, వైద్య శాఖకు అవార్డులు వచ్చాయి ఉన్న 10 జిల్లాల్లో 9 జిల్లాలు నాడు వెనుకబడ్డ జిల్లాలు అని ప్లానింగ్ కమిషన్ గుర్తించింది.

33 జిల్లాల తెలంగాణ దేశానికి దిక్సూచిగా అయ్యింది.లక్షకు 22 సీట్లతో అత్యధిక ఎంబిబిఎస్ సీట్లతో దేశానికే నెంబర్ 1 గా ఉంది. తెలంగాణలో కాదు, కాంగ్రెస్ పార్టీలో పదవుల నిరుద్యోగం ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పెంచి పోషించింది కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ యువత కలలు సాకారం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. విద్యార్థులను మభ్యపెట్టేందుకు, రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఉమ్మడి ఏపీలో ఎపిపిఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు ఇచ్చే వారు. అయినా అవి కూడా స్వల్పమే. 2004 నుంచి 2014 వరకు.. అంటే పదేళ్ల కాలంలో ఉమ్మడి ఏపీలో (23 జిల్లాలకు) ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య కేవలం 24,086. ఇందులో తెలంగాణ బిడ్డలకు కనీసం 6వేల ఉద్యోగాలు కూడా దక్కలేదు. కానీ తెలంగాణ యువత ఉద్యోగ కల నెరవేర్చాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రాష్ట్ర ఏర్పాటు వెంటనే.. టీఎస్పీఎస్సీని ఏర్పాటు చేశారు.

ఉమ్మడి ఏపీలో అమల్లో ఉన్నప్పటి నాన్ లోకల్ విధానాన్ని రద్దు చేసి తెలంగాణ ప్రజలకే వంద శాతం ఉద్యోగాలు దక్కేలా చర్యలు చేపట్టింది. పాత జోనల్ వ్యవస్థ వల్ల స్థానికేతరులకు జిల్లా స్థాయిలో 20శాతం, జోనల్ స్థాయిలో 30శాతం, రాష్ట్ర స్థాయిలో 40 శాతం కోటా ఉండటంతో తెలంగాణ యువతకు అన్యాయం జరిగేలా అవకాశం ఉందని సీఎం కేసీఆర్ గ్రహించారు. 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ యువతకు వచ్చేలా చేశారు. నల్గొండ జిల్లా కేసీఆర్ ఖిల్లా అయ్యిందన్నారు.

జూన్ నెలలో మరో నాలుగు జిల్లాల కలెక్టరేట్లు ప్రారంభం..!

హైదరాబాద్, మే26: పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో కొత్తగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మరో నాలుగు జిల్లాల కలెక్టరేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జూన 4వ తేదీన నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, జూన్ 12వ తేదీన గద్వాల జిల్లా కలెక్టరేట్లను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టరేట్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటికే చాలా జిల్లాలకు సంబంధించిన కొత్త కలెక్టరేట్లు అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ వీరశైవలింగ మెత్తెడు
సారశి సంపూర్ణమగు నస్త్రాయము చేయన్
భీకరుడై మార్కులలో
పోరాటము చేసి గెలుచు పొందును జయమున్॥

(మే 27-5-1919 సంఘసంస్కర్త వీరశైవలింగం పుణ్య తిథి...)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

జూన్ 22 నుంచి ఆషాఢ బోనాలు.. ఉత్సవాల నిర్వహణకు రూ.15 కోట్లు: మంత్రి తలసాని

హైదరాబాద్, మే26: హైదరాబాద్‌లో ఆషాఢ బోనాల జాతర వచ్చే నెల 22న ప్రారంభం కానుంది. నెలరోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారికి తొలిబోనంతో ఉత్సవాలు మొదలవుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

హైదరాబాద్ బేగంపేటలోని హరిత ప్లాజాలో బోనాల ఏర్పాట్లపై మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, మల్లారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మేయర్ విజయలక్ష్మి, డీజీపీ అంజనీ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. జూన్ 22న గోల్కొండలో ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

జులై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, వచ్చే 10న రంగం నిర్వహిస్తామని తెలిపారు. జులై 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఊరేగింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను సీఎం కేసీఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించారని చెప్పారు. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిందన్నారు.

సర్వమతాల వేదిక తెలంగాణ- మంత్రి గంగుల

కరీంనగర్, మే26:సర్వమతాల వేదిక వేదిక తెలంగాణ అని బీసీ సంక్షేమ పౌరవ సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. హజ్ యాత్రికుల వాక్సినేషన్ కార్యక్రమంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్రకు వెళ్ళే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈరోజు జిల్లా కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు, టీకా వేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. హజ్‌యాత్రకు వెళ్ళే యాత్రికులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. హజ్ ఎంతో పవిత్రమైందని, ఆర్థిక స్తోమత లేని వారికి సైతం ప్రభుత్వం యాత్రకు వెళ్లే ఏర్పాట్లు కల్పిస్తుందని తెలిపారు.

సర్వ మతాల వేదిక తెలంగాణ అన్నారు..మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.. అమలులోను ప్రత్యేక చొరవ తీసుకుంటుందని వెల్లడించారు.. అల్లా దయతో దేశంలోని దెయ్యాలను తరిమికొట్టాలన్నారు. దేశంలోనే తెలంగాణ సురక్షితంగా ఉందంటే కారణం శాంతిభద్రతల పరిరక్షణ అన్నారు.. దేశ, రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం.. సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించండని పిలుపునిచ్చారు.అన్నిమతాల పండుగలను, వారి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రాధాన్యతను ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వానిదేనని చెప్పారు. ఇందులో భాగంగానే తెలంగాణ నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు

. కులమతాలకు అతీతంగా అభివృద్ధి కొనసాగుతుందని, అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సుభిక్షంగా ఉందంటే కారణం సీఎం కేసీఆర్ శాంతి భద్రతలు అదుపులో ఉండటమే నన్నారు..హజ్ యాత్రికులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా తమకు ఫోన్ 24/7 సంప్రదించాలని, తెలంగాణ ప్రభుత్వంతో పాటు, అవసరమైనచో సౌదీ అరేబియా ప్రభుత్వంతో కూడా మాట్లాడి ఎంత పెద్ద ఇబ్బందులు, సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.. కో ఆప్షన్ సభ్యులు హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్ మహ్మద్, మైనార్టీ అధ్యక్షులు షౌకత్ అలీ, వాజీద్, అన్సారీ, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ప్రధాన సమస్య ప్రతికూల వాతావరణ పరిస్థితులు కాదు.. నకిలీ విత్తనాలే : సీపీ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, మే26: ఒక సగటు రైతుకు అతి పెద్ద సమస్య ఏంటంటే.. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడినప్పుడో, వడగళ్లు పడ్డప్పుడో, కరువు వచ్చినప్పుడో కాదు.. ఒక రైతుకు నకిలీ విత్తనాలే ప్రధాన సమస్య అని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. కరువు వచ్చినప్పుడో, వడగండ్లు పడ్డప్పుడో రైతు 50 శాతం పంట మాత్రమే నష్టపోతాడు.. కానీ నకిలీ విత్తనం మొత్తం రైతును, రైతు కష్టాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆయన అన్నారు.తయారీదారు నుండి ఊర్లలో దుకాణదారు వరకు నకిలీ విత్తనాల నేది పెద్ద మాఫియా.. వీళ్ళ లాభం రైతు ప్రాణం విలువ అని పేర్కొన్నారు. ఈ చైన్‌ను తెగ్గొట్టాలని, ఎట్టి పరిస్థితుల్లో మూలంలోనే ఈ సమస్యను నరికేయాలని ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్ మా పోలీస్ శాఖను హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే మేము నకిలీ విత్తనదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం అని సీపీ స్పష్టం చేశారు.

సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న ఈ చర్యల ఫలితంగానే మన తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం నుంచి 90 శాతం వరకు నకిలీ విత్తనాల బెడద తగ్గిందని సీపీ తెలిపారు. ఇంకా అక్కడక్కడా ఈ మాఫియా ఉందన్నారు. వారినీ ఏరిపారేస్తాం. సీఎం నిత్యం రైతుల పట్ల, వారి క్షేమం పట్ల ఉండే ఆలోచనా దృక్పథంతో, రైతు భద్రతే రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యత దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కానీ, మా పోలీస్ శాఖ కానీ రైతుల రక్షణకు ఎల్లపుడూ కట్టుబ డి ఉందని స్పష్టం చేశారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా నకిలీ విత్తనాల మాఫియాపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నాం. వ్యవసాయ శాఖ, వ్యవసాయ వర్సిటీతో మా పోలీస్ శాఖ సమన్వయం చేసుకొని ఈ నకిలీ విత్తనాల మాఫియా పట్ల అత్యంత కఠినచర్యలతో ఉక్కుపాదంతో అణచివేస్తాం అని సీపీ స్టీఫెన్ రవీంద్ర హెచ్చరించారు.

జనరల్ రూట్ పాస్‌కు రాయతీలు

27 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న సౌకర్యం

హైదరాబాద్ మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం తొలిసారిగా జనరల్ రూట్ పాస్‌కు టీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. తక్కువ దూరం ప్రయాణించే వారి కోసం ప్రవేశపెట్టిన ఈ రూట్ పాస్ 27 (శనివారం) నుంచి ప్రయాణికు లకు అందుబాటులోకి రానుంది. 8 కిలోమీటర్ల పరిధిలో రాకపోకలు సాగించే వారికి ఇది వర్తిం చనుంది. ఇప్పటికే టీ-24, టీ-6, ఎఫ్-24 టికెట్లతో ప్రయాణికులకు ఆర్టీసీ ప్రత్యేక రాయితీలను ఇస్తున్న విషయం తెలిసిందే.నగరంలో ఇప్పటికే ప్రయాణికులకు జనరల్ బస్‌పాస్ అందుబాటులో ఉంది. ఆర్డినరీ బస్‌పాస్‌కు రూ.1,150, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్‌పాస్‌కు రూ.1,300గా ధర ఉంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు మాత్రమే ఈ పాస్‌లను కొనుగోలు చేస్తున్నారని సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. స్వల్ప దూరం వెళ్లే వారు బస్సుల్లో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్తున్నారని తేలింది. తక్కువ దూరం ప్రయాణించే వారికి చేరువ కావడం కోసమే రూట్ పాస్‌ను తీసుకొచ్చినట్టు అధికారులు తెలిపారు.

రూట్‌పాస్‌లు రాయితీతో అందజేత

సాధారణంగా ఆర్డినరీ రూట్‌పాస్‌కు రూ.800, మెట్రో ఎక్స్‌ప్రెస్ రూట్‌పాస్‌కు రూ.1,200 ఉంటుంది. కొత్తగా ప్రారంభం నేపథ్యంలో ప్రయాణికులకు రూ.200 మేర రాయితీని కల్పించారు. సిటీ ఆర్డినరీ రూట్ బస్‌పాస్‌ను రూ.600, మెట్రో ఎక్స్‌ప్రెస్ రూట్‌పాస్ రూ.వెయ్యికి అందించనున్నారు. ఈ ధరతో పాటు ఐడీ కార్డుకు రూ.50 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

వేసవిలో ప్రయాణికులను ఆకర్షించేలా గ్రేటర్ ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. సమ్మర్‌లో విద్యాసంస్థలకు సెలవుల నేపథ్యంలో సిటీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ తగ్గకుండా టికెట్లపై రాయితీలు ప్రకటిస్తూ అదనపు ఆదాయమే లక్ష్యంగా ముందుకెళ్తోంది. అందులో భాగంగా ఏప్రిల్ 27 నుంచి రూ.100గా ఉన్న టీ-24 టికెట్ చార్జీని రూ.90 తగ్గించడంతో పాటు సీనియర్ సిటిజన్లకు రూ.80లకే వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల మహిళలకు ప్రత్యేకంగా టీ-24 టికెట్ చార్జీలను రూ.80 లకు తగ్గించింది. ప్రస్తుతం విద్యా సంస్థలకు సెలవులు కావడంతో ఆ రూట్లలో నడిచే బస్సులను రద్దీ రూట్లలో నడిపించేందుకు చర్యలు చేపట్టింది.

టీ-6 టికెట్‌తో 6 గంటల ప్రయాణం..

నగరంలో ప్రైవేట్ ఆటోలో 2-3 కిలోమీటర్లు ప్రయాణం చేయాలన్నా రూ.10నుంచి రూ.15 వరకు చార్జీ అవుతుంది. అదే ఆర్టీసీ బస్సుల్లో రూ.50 చెల్లించి టీ-6 టికెట్ తీసుకొని 6గంటలపాటు గ్రేటర్‌లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా తిరగొచ్చు. కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి బయటకు వెళ్లే వారి కోసం ఆర్టీసీ ఎఫ్-24 టికెట్ అందుబాటులోకి తెచ్చిం ది. రూ.300తో ఈ టికెట్ తీసుకొని నలుగురు 24 గంటలపాటుసిటీ బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఏ ఆఫర్ టికెట్ అయినా బస్సుల్లో కండక్టర్ల వద్ద అందుబాటులో ఉంటాయని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ ఈ.యాదగిరి తెలిపారు. ఒక్కరోజులో నగరంలో ఎక్కువ ప్రాంతాలు తిరిగే వారు ఈ ప్రత్యేక టికెట్లు తీసుకుంటే చార్జీలు సగం వరకు తగ్గిపోతాయని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి గుర్తుగా రూ.75 నాణెం విడుదల

న్యూఢిల్లీ మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశంలో రెండువేల రూపాయల నోట్ల ఉపసంహరణ అనంతరం కొత్తగా 75 రూపాయల నాణెం విడుదల చేయనున్నారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంపై విపక్షాల రగడ రాజుకుంటుండగా మరో వైపు ఈ భవనం గుర్తుగా కొత్తగా రూ. 75 కాయిన్‌ను విడుదల చేయాలని కేంద్రం నిర్ణయించింది.నాణేనికి ఒక వైపు అశోక స్తంభం సింహ రాజధాని, దాని కింద సత్యమేవ జయతే అని ఉంటుంది.35 గ్రాముల బరువు గల నాణెం నాలుగు భాగాల మిశ్రమంతో తయారు చేశారు.కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి గుర్తుగా రూ.75 నాణెం తయారు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఎడమవైపు దేవనాగరి లిపిలో భారత్, కుడి వైపున ఆంగ్లంలో భారత్ అనే పదం రాశారు.నాణేనికి రూపాయి చిహ్నం, లయన్ క్యాపిటల్ కింద రాసిన అంతర్జాతీయ అంకెల్లో 75 డినామినేషన్ విలువ కూడా ఉంటుంది. నాణేనికి రెండో వైపు పార్లమెంట్ కాంప్లెక్స్ చిత్రం ఉంటుంది.నాణెం 44 మిల్లీమీటర్ల వ్యాసంతో వృత్తాకారంలో ఉంటుంది. ఈ నాణెంలో 50 శాతం వెండి, 40శాతం రాగి, 5శాతం నికెల్, 5శాతం జింక్ ఉన్నాయి.కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ వేడుకకు 25 పార్టీలు హాజరుకానుండగా, 20 విపక్షాలు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించాలని నిర్ణయించాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, వామపక్షాలు, తృణమూల్, సమాజ్‌వాదీ పార్టీలు ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తామని ప్రకటించాయి.

అమర వీరుల స్మృతివనం అమరవీరుల ఫోటోలు చరిత్రను పెట్టాలి

-అమరవీరుల కుటుంబాల డిమాండ్

హైదరాబాద్ మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్ర సచివాలయం ఎదుట నిర్మించి జూన్ 2 వతేదిన రాష్ట్ర ప్రభుత్వం ప్రారంబించబోయే అమర వీరుల స్మృతివనం అమర్ర జ్యోతి లో అమరవీరుల ఫోటోలు చరిత్రను పెట్టాలని అమరవీరుల కుటుంబాలు ముఖ్యమంత్రి కే.చంద్ర శేకర్ రావు కు విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు శుక్రవారం స్మృతివనం అమర జ్యోతి లో అమరవీరుల ఫోటోలు చరిత్రను పెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రాంతి దళ్ ఆద్వర్యం లో నాంపల్లి గన్ పార్క్ అమరవీరుల స్తూపం నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షులు సంగంరెడ్డి పృద్వి రాజ్ మాట్లాడుతూ జూన్ రెండో తారీఖున తెలంగాణ అవతరణ దినోత్సవ రోజు తెలంగాణ కోసం తమా జీవితాలను త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను గుర్తించుకోవాలని నిర్మిస్తున్న అమర జ్యోతి అమరవీరుల ఫోటో లు లేకుండా కేవలం ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం అన్యాయమన్నారు. తెలంగాణా ఉద్యమ పోరాటం లో 1200 మంది ప్రాణ త్యాగాలు చేసారని కాని వీరిలో ప్రభుత్వం 589 మందిని గుర్తించిందన్నారు.వీరి కుటుంబాల ను ఆదుకోడానికి , వారి బాగోగులకోసం జి.ఓ.నంబెర్ 80 తెసినప్పటికి నేడు దానిని కుడా రద్దుచేయడం దుర్మార్గమన్నారు. అమరవీరుల త్యాగాలు గుర్తుండే విదంగా భైరాన్ పల్లి మాదిరిగా కనీసం 589 మందికి సంబందించిన అమర జ్యోతిలో తెలంగాణ అమరవీరుల ప్రతి ఒక్కరి చరిత్ర ఫోటో ఉండాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో అమరుల కుటుంబ సభ్యులు బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోల్క వెంకట్ యాదవ్, తెలంగాణ క్రాంతి దళ్ సభ్యులు మీడియా మిత్రులు మన తొలి వెలుగు రఘు, కాలేజీ టీవీ తదితరులు పాల్గొన్నారు.

నోట్లు పాతబడ్డాయా, నల్లధనం గుట్టలు పెరిగాయా?.!

దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఇన్‌కమ్ టాక్స్ రైడ్స్ జరిగినా, అపరిమిత/అసమాన ఆస్తుల పిర్యాదులతో రైడ్స్ జరిగినా ఆయా ఆఫీసులు/గృహాలు/రహస్య స్థావరాల్లో కోట్లలో రూ: 2000- నోట్ల కట్టల గుట్టలు బయటపడడం విస్తుపోయి చూస్తున్నాం. మార్కెట్‌లో రూ: 2000- నోటును సామాన్యుడు చూసి చాలా రోజులు అయ్యింది. రూ:2000- నోటు పేదలకు దూరమై కుబేరులు/అక్రమార్కులు/అవినీతిపరులు/రాజకీయ నాయకుల పక్షాన చేరి నల్లధనం రూపంలో బందీ అయ్యింది. అవసరమైనపుడు, ఓట్లు కొనాలనుకున్నపుడు, అక్రమ ఆస్తుల క్రయవిక్రయాలు జరిగినపుడు ఆ నల్లధనం గుట్టలు బయటపడి సామాన్యుల చేతుల్లో నాట్యం చేస్తాయి, ఓట్లు రార్చుతాయని అనాదిగా చూస్తున్నాం, వింటున్నాం.

క్లీన్ నోట్ పాలసీ నిర్ణయం:

రూ: 2000- నోట్ల చలామణి 08 నవంబర్ 2016న (ఆర్‌బిఐ చట్టం సెక్షన్ 24(1), 1934కు అనుగుణంగా) ప్రవేశపెట్టినపుడే దీనికి అర్థాయువే ఉందంటూ నిపుణులు భవిష్యవాణి చెప్పడం చూసాం. మే 19, 2023న భారత రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బిఐ) రూ: 2000- నోట్లను "క్లీన్ నోట్ పాలసీ" పేరున ఉపసంహరిస్తున్నామని, 30 సెప్టెంబర్ 2023 నాటికి (గరిష్టంగా 20,000- వరకు) వాటిని మార్చుకోవాలని లేదా తమ తమ అకౌంట్లలో వేసుకోవాలని, బ్యాంకులు రూ: 2000- నోట్లను ఎవ్వరికీ ఇవ్వకూడదని పలు మార్గదర్శకాలను విడుదల చేయడం తాజా వార్తలుగా వింటున్నాం. నవంబర్ 2016లో ప్రకటించిన డీమానిటైజేషన్ లో భాగంగా చలామణిలో ఉన్న రూ: 500-, రూ: 1000- నోట్లను రద్దు చేయడం, అందరూ నానాతంటాలు పడడం, బ్యాంకుల ముందు చాంతాడంత క్యూలు కట్టడం అనుభవించాం. ఈ సందర్భంగా మార్కెట్లో నగదు నిల్వలు, సర్కులేషన్ యథావిధిగా కొనసాగడానికి రూ: 2000- నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టడం జరిగింది. మార్చి 2017కు పూర్వమే 89 శాతం రూ:2000/- నోట్లను ముద్రించి ప్రవేశపెట్టడం, 2018-19 తరువాత ముద్రణ ఆపి వేయడం జరిగిందని తెలుస్తున్నది. రూ:2000- నోట్ల జీవితకాలం 4-5 ఏండ్లు మాత్రమే ఉందంటా నేడు "క్లీన్ నోట్ పాలసీ"లో భాగంగా ఉపసంహరిస్తున్నామని ఆర్‌బిఐ వివరించింది.

కరెన్సీ నోట్ల సంఖ్య, విలువ:

ఆర్‌బిఐ చలామణిలోకి తెచ్చిన కరెన్సీ నోట్లలో రూ:2-, 5-, 10-, 20-, 50-, 100-, 200-, 500-, 2000- ఉండగా నాణాల రూపంలో 50 పైసలు, రూ1-, 2-, 5-, 10-, 20- కరెన్సీ చలామణి అవుతున్నది. 2022 మార్చి నాటికి రూ:2000- నోట్ల సంఖ్య 21,420 లక్షలు (విలువ రూ: 4,28,394 కోట్లు), రూ: 500- నోట్ల సంఖ్య 4,55,468 లక్షలు (విలువ రూ: 22,77,340 కోట్లు), రూ: 200- నోట్ల సంఖ్య 60,441 లక్షలు (విలువ రూ: 1,20,881 కోట్లు), రూ: 100- నోట్ల సంఖ్య 1,81,420 లక్షలు (విలువ రూ: 1,81,421 కోట్లు), రూ: 50- నోట్ల సంఖ్య 87,141 లక్షలు (విలువ రూ: 43,571 కోట్లు), రూ: 20- నోట్ల సంఖ్య 1,10,129 లక్షలు (విలువ రూ: 22,026 కోట్లు), రూ: 10- నోట్ల సంఖ్య 2,78,046 లక్షలు (విలువ రూ: 27,805 కోట్లు)గా చలామణిలో ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మార్చి 2022లో మొత్తం చలామణిలో ఉన్న అన్ని కరెన్సీ నోట్ల సంఖ్యలో రూ: 2000/- నోట్ల సంఖ్య 1.6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. మార్చి 2022 నాటికి మొత్తం కరెన్సీలో 34.9 శాతం రూ: 500- నోట్లు, 21.3 శాతం రూ: 10- నోట్లు చలామణిలో ఉన్నాయి. ప్రస్తుతం రూ: 3.6 లక్షల కోట్ల విలువైన రూ: 2000- కరెన్సీ నోట్లు చలామణిలో ఉన్నాయి.

రూ: 2000- నోటును వెనక్కి తీసుకోవడంలో?:

సామాన్యుల వద్ద రూ:2000- నోట్లు అందుబాటులో లేవు లేదా ఒకవేళ ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయి. వీటిని సామాన్య జనం మార్చుకోవడానికి పెద్ద అవరోధాలు ఏమీ ఉండవు. డిజిటల్ చెల్లింపులు పెరగడంతో నోట్ల వాడకం కూడా క్రమంగా తగ్గిపోవడం చూస్తున్నాం. రూ:2000- నోట్లను ఉపసంహరించడంతో డిజిటల్ చెల్లింపులు పెరుగుతాయని, రూ:500- నోట్ల చలామణి విపరీతంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2016లో ప్రకటించిన 500-, 1000- నోట్ల రద్దుతో ఒకేసారి 86 శాతం దేశ కరెన్సీని ప్రజానీకం మార్చుకోవలసి వచ్చింది. నేడు రూ:2000- నోట్లను వెనక్కి తీసుకోవడంతో సామాన్లులు, బులియన్ మార్కెట్, వ్యాపార వర్గాలపై పెద్దగా ప్రభావం ఏమీ పడకపోవచ్చని వింటున్నాం. మొత్తం కరెన్సీలో రూ:2000- నోట్ల చలామణి మార్చి 2020లో 22.6 శాతం, మార్చి 2021లో 17.3 శాతం, మార్చి 2022లో 13.8 శాతం, మార్చి 2023 నాటికి 10.8 శాతం కరెన్సీ మాత్రమే అని విశ్లేషించారు.

ఎవరికి ఊపిరి ఆడటం లేదు !

రూ: 2000- నోట్లను వెనక్కి తీసుకోవడంతో అక్రమార్కులు, కుబేరులు, అక్రమ రాజకీయ వ్యవస్థలకు చెమటల వరదలు పారుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చడానికి రూ: 2000- నోట్లు వారధిగా మారాయి. ఓట్లను నోట్లతో కొనడానికి రూ: 2000- నోట్లు బాగా ఉపయోగపడ్డాయి, ముందు ముందు ఉపయోగ పడతాయి. చీకటి గదుల్లో బందీలైన రూ: 2000- నోట్ల కట్టలు నేడు యజమానులను చూసి పరిహాసంగా నవ్వుతున్నాయి. ఓటు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నది. పనిలో పనిగా రూ: 500- నోట్లను కూడా ఉపసంహరించాలనే గళాలు పెరుతున్నాయి. నల్లధనం తెల్లబోతున్నది. ఈ రూ: 2000- నోటు వెనక్కి తీసుకోవడానికి అసలైన ఉద్దేశం 'క్లీన్ నోట్ పాలసీ' కాకపోవచ్చని, 'క్లీన్ బ్లాక్ మనీ పాలసీ' కావచ్చని అని వింటు న్నాం. ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కోరుకుం దాం. నోటుకు ఓటు నినాదాన్ని పాతరేద్దాం. అంతరిస్తున్న రూ:2000- నోటుకు, నల్లధనానికి వీడ్కోలు పలుకుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అతనో రోజు కూలీ.. తెల్లారేసరికి అకౌంట్‌లో రూ.100 కోట్లు...

కోల్ కత్తా మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); అకౌంట్‌లో పొరపాటున రూ.100 పడితేనే చాలామంది మురిసిపోతుంటారు. మరి తెల్లారేసరికి ఖాతాలో రూ.100 కోట్లు పడితే!!.. నిజజీవితంలో ఇలాంటివి ఎందుకు జరుగుతాయిలే.. ఏదో కల వరకైతే ఓకే అని అనుకుంటున్నారా?. కానీ పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ రోజు కూలీకి కల లాంటి నిజం అనుభవ పూర్వకంగా ఎదురైంది. మహ్మద్ నసీరుల్లా మండల్ అనే వ్యక్తి రాత్రికి రాత్రే రూ.100 కోట్లకు అధిపతయ్యాడు. పడుకునే ముందు అకౌంట్‌లో కేవలం రూ.17 మాత్రమే ఉండగా తెల్లారేసరికి రూ.100 కోట్లు పచ్చిపడ్డాయి. ఎలా పసిగట్టారో ఏమో గానీ దేగన సైబల్ సెల్ డిపార్ట్‌మెంట్ అధికారులు మండల్ ఇంటికెళ్లి నోటీసులు ఇచ్చారు. అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చే వరకు అకౌంట్‌లో వంద కోట్లు ఉన్నాయనే విషయం అతడికి తెలియదు. మే 30న విచారణకు రావాలని అధికారులు కోరారు. ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎలా వచ్చిందో వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసుల్లో స్పష్టం చేశారు. దీంతో రూ.100 కోట్లు పడ్డాయనే సంతోషం కూసింత కూడా లేకపోగా విచారణలో ఏం చెప్పాలో తెలియక కలవరపడుతున్నాడు.

అనూహ్యమైన ఈ పరిణామంపై నసీరుల్లా మండల్ తీవ్రంగా ఆందోళన చెందుతున్నాడు. " పోలీసుల నుంచి కాల్ వచ్చిన నాటి నుంచి నాకు నిద్ర పట్టడం లేదు. ఏం చెయ్యాలో నాకు తెలియదు. నా బ్యాంక్ అకౌంట్‌లో రూ.100 కోట్లు ఉన్నాయి. మొదటిసారి నమ్మలేకపోయాను. కానీ మళ్లీ మళ్లీ చెక్ చేసుకున్న తర్వాత గానీ అవి రూ.100 కోట్లని నమ్మలేకపోయాను" అని మండల్ గుర్తుచేసుకున్నాడు. గూగుల్ పేలో చెక్ చేసుకుంటే ఏడు అంకెల సంఖ్యలో డబ్బు ఉందని, ఇంత పెద్ద మొత్తంలో డబ్బు తన ఖాతాలోకి ఎలా వచ్చిందో తెలుసుకునేందుకు తన అకౌంట్ ఉన్న పీఎన్‌బీ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లానని వివరించాడు.

" ఇంత పెద్దమొత్తంలో డబ్బు నా ఖాతాలో ఎలా వచ్చిపడిందో నేను చెప్పలేను. నేను రోజు కూలీగా పనిచేసుకుంటున్నాను. ఏదైనా కేసు పెడతారా లేక పోలీసులు కొడతారా అన్న భయంతోనే బతుకుతున్నాను. ఇంట్లో వాళ్లంతా ఏడుస్తున్నారు" అని మండల్ తన బాధను వివరించాడు. పాస్‌బుక్ తీసుకుని బ్యాంక్‌కు వెళ్తే రూ.100 కోట్లు పడడానికి ముందు కేవలం రూ.17 మాత్రమే ఉన్నాయని చెప్పారని తెలిపాడు. బ్యాంక్ అధికారులు తన ఖాతాను బ్లాక్ చేశారని, కేసు నమోదవ్వడంతో ఇంతకుమించి వివరాలు ఇవ్వలేమని బ్యాంక్ వాళ్లు చెబుతున్నారని వాపోయాడు. ఈ డబ్బు ఎవరిదైతే వాళ్లు తీసుకోవచ్చునని, ఇంత డబ్బుతో తానేం చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా నసీరుల్లా మండల్ ముర్షిదాబాద్‌లోని బసుడెబ్‌పుర్ గ్రామానికి చెందిన వ్యక్తి. రోజు కూలీగా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రూ.100 కోట్లు ఖాతాలో పడ్డ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

అడ్మిషన్ల పేర్లతో ఇబ్బంది పెట్టే స్కూల్స్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి

-బిసి మహిళా నాయకురాలు మట్ట జయంతి డిమాండ్

హైదరాబాద్ మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); అడ్మిషన్ల పేర్లతో తల్లితండ్రులను ఇబ్బంది పెట్టే స్కూల్స్ కి వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని బిసి మహిళా నాయకురాలు మట్ట జయంతి డిమాండ్ చేసారు. తల్లిదండ్రుల కష్టపడి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి మరి పిల్లల్ని చదివిస్తూ ఉంటే అధికంగా ఫీజు రూపంలో వసూలు చేస్తున్నటు వంటి స్కూల్స్ కి మరియు కాలేజీలకు నోటీసు ఇవ్వాలని,ఐనా వారు విన్నని పక్షంలో వాళ్ల లైసెన్స్ రద్దు చేయాలన్నారు.

పిల్లలు ప్రైవేట్ స్కూల్లో చదవాలి అనే ఉద్దేశంతో ఉన్న తల్లిదండ్రులు వడ్డీలకి డబ్బులు తెచ్చి మరీ చదివిస్తున్నారు కానీ అడ్మిషన్ల పేరిట లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ కూడా వాళ్ళ ఆకలి తీరడం లేదు పిల్లల్ని ఇబ్బంది వాళ్లకి పనిష్మెంట్ ఇవ్వడం లాంటివి చేస్తూ ఉన్నారని ప్రశ్నించారు.

పిల్లలకి ఇబ్బంది కలగకుండా కొత్త జీవో రావాలని, ఫీజులకు సంబంధించి తల్లిదండ్రులతో మాత్రమే మాట్లాడాలి చిన్న వయసులో పిల్లల్ని ఫీజుల గురించి ఇబ్బంది పెట్టి వాళ్ళ మనోభావాలు దెబ్బతీస్తే స్కూల్స్ గాని కాలేజ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జయంతి డిమాండ్ చేసారు. చాలావరకు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కూడా రాకపోవచ్చు ఈ మధ్యన చాలామంది ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులను చాలా మందిని చూసాం అలాంటి పరిస్థితి రాకుండా చూసు కోవాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానిది విద్యాశాఖ మంత్రి ఈ విషయంలో పూర్తి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదివాసీలపై వైమానిక బాంబు దాడులు నిలిపివేయాలి

సంగారెడ్డి మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలపై వైమానిక బాంబు దాడులు నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేసారు.ఆదివాసులపై జరుగుతున్న వైమానిక దాడులు అమానుషమని ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 27 న హైదరాబాద్ లో జరిగే రేపు 55వ వసంత విప్లవ మెగా గర్జన నక్సల్ బరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. దండకారుణ్యం శత్రు దేశమా? దండకారణ్యం ఆదివాసీలపై వైమానికదాడులు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడి వర్గం విదేశీ కార్పొరేట్ కంపెనీల అడవి దోపిడీ కోసం అవకాశం ఇవ్వటం ప్రారంభించిన అన్నారు. మానవ సంబంధాల్లో సంక్షేమంతో పాటు నిర్బంధం పెరిగి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చారని, సిబిఎస్సి సిలబస్ లో ప్రజాస్వామ్యం అనే పదం తీసివేయడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు.దీనిని అమానుషంగా పాలకులు అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాజ్యాంగం వారికి అడ్డు వస్తుందనే ఉద్దేశం తో కాషాయ కూటమి కుట్ర చేస్తుందని అని విమర్శించారు. దేశం భవిష్యత్తును ప్రజాస్వామ్యాన్ని అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యతగా ఉందని ప్రభాకర్ పేర్కొన్నారు.

యుపిఎస్సి సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేసిన ఐఆర్ఎస్ అధికారిణి శ్రీమతి సుమన్ శర్మ

న్యూఢిల్లీ, మే26 ఐఆర్ఎస్ అధికారిణి (ఐటి:1990) శ్రీమతి సుమన్ శర్మ యుపిఎస్సి సభ్యురాలిగా ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారాన్ని యుపిఎస్సి ఛైర్మన్ డాక్టర్ మనోజ్ సోని ఆమె చేత ప్రమాణం చేయించారు

ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (ఇన్ కం టాక్స్) 1990 బ్యాచ్ కు చెందిన అధికారిణి అయిన శ్రీమతి సుమన్ శర్మ, 30 సంవత్సరాలకు పైగా తన కెరీర్లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. అంతర్జాతీయ పన్నులు, బదిలీ ధరలు,ఎగుమతి ప్రోత్సాహక పథకాలు, పవర్ ట్రేడింగ్ ఒప్పందాలు వంటి అంశాల విషయం లో కీలక పాత్ర పోషించారు.

ఆదాయపన్నుశాఖలోని ఇన్వెస్టిగేషన్ విభాగంలో పనిచేస్తున్నప్పుడు ఆమెకు బెస్ట్ సెర్చ్ కి అవార్డు లభించింది. న్యూఢిల్లీలో సిఎల్ఎలో ఫారిన్ ట్రేడ్ కు అడిషనల్ డైరక్టర్ జనరల్గా ఆమె ఉత్తరాది జోన్ కు సంబంధించి అన్ని రకాల ఎగుమతిదారుల విషయం లోఎగుమతి ప్రోత్సాహక పథకాలను పర్యవేక్షించారు.శ్రీమతి శర్మ, మిడ్ కెరీర్ కోర్సు కింద అమెరికాలోని నార్త్ కరోలీనాలోని డ్యూక్ యూనివర్సిటీ నుంచి బడ్జట్ అంచనాలపైనా, గుర్గ్రామ్లోని ఎం.డి.ఐ , బెంగళూరు ఐఐఎం, ఐబిఎఫ్టి, ఆంస్టర్ డామ్, నెదర్లాండ్స్ లనుంచి మేనేజ్ మెంట్ కోర్సులు చేశారు.

ప్రస్తుతం సుమన్ శర్మసోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ ఇ సి ఐ) మేనేజింగ్ డైరక్టర్గా ఉన్నారు. ఎస్.ఇ.సి.ఐ మేనేజింగ్ డైరక్టర్ గా ఆమె ఉన్న సమయంలో కంపెనీ రాబడి, లాభాలు గణనీయంగా పుంజుకున్నాయి.

శ్రీమతి శర్మ విధానపరమైన సంస్కరణలకు సంబంధించిన వివిధ బోర్డులు, కమిటీలలలో కూడా నామినేట్ అయ్యారు.

'వికసిత్ భారత్ ఏ2047: రోల్ ఆఫ్ టీమ్ ఇండియా' గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ థీమ్

న్యూఢిల్లీ, మే26 నీతి ఆయోగ్ తన 8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని 'వికసిత్ భారత్ ఏ 2047: టీమ్ ఇండియా పాత్ర' అనే అంశంపై మే 27, 2023న న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోగల కొత్త కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనుంది.

సమావేశంలో (1) విక్షిత్ భారత్ఏ2047, (2) ఓఓఇలపై ఒత్తిడి, (3) మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు, (4) అనుసరణలను తగ్గించడం, (5) మహిళా సాధికారత, (6)ఆరోగ్యం మరియు పోషకాహారం (7) నైపుణ్యాభివృద్ధి, (8) అభివృద్ధి మరియు సామాజిక మౌలిక సదుపాయాల కోసం గతి శక్తి సహా ఎనిమిది ప్రముఖ ఇతివృత్తాలపై చర్చ జరుగుతుంది.

ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, /లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొంటారు. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు ఎక్స్-అఫీషియో సభ్యులుగా.. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ మరియు సభ్యులుగా ఉంటారు. నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ప్రధానమంత్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సన్నాహకంగా.. 2వ ప్రధాన కార్యదర్శుల సమావేశం 2023 జనవరిలో నిర్వహించారు. ఇక్కడ పై అంశాలపై విస్తృతంగా చర్చించారు. విస్తృత స్థాయి వాటాదారుల సంప్రదింపులు మరియు విషయ నిపుణులు, విద్యావేత్తలు మరియు అభ్యాసకులతో మేధోమథన సెషన్‌లు కాన్ఫరెన్స్‌లకు ముందు నిర్వహించారు. ప్రధానమంత్రి హాజరైన 2వ ప్రధాన కార్యదర్శుల సమావేశం, భారత ప్రభుత్వం నుండి ఎంపిక చేయబడిన కార్యదర్శులను మరియు అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుండి ముఖ్య కార్యదర్శులను ఒకచోట చేర్చింది. వారు థీమాటిక్ బెస్ట్ ప్రాక్టీసెస్ మరియు విధానాలను పరస్పరం పంచుకున్నారు.

ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మరియు అత్యధిక జనాభా కలిగిన దేశంగా, భారతదేశం దాని ఆర్థిక అభివృద్ధి పథంలో ఒక దశలో ఉంది. ఇది రాబోయే 25 సంవత్సరాలలో వేగవంతమైన వృద్ధిని సాధించగలదు. ఈ సందర్భంలో, 8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 2047 నాటికి వికసిత్ భారత్ కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి అవకాశాన్ని అందిస్తుంది. దీనిలో కేంద్రం మరియు రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాగా పని చేయవచ్చు. భారతదేశం యొక్క సామాజిక ఆర్థిక వృద్ధి మరియు పరివర్తన ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని కలిగి ఉన్నందున ఇది అంతర్జాతీయ వ్యవహారాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

ఈ 8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కూడా భారతదేశం యొక్క ఉ20 ప్రెసిడెన్సీ నేపథ్యంలో జరుగుతోంది. భారతదేశం యొక్క ఉ20 నినాదం 'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' దాని నాగరికత విలువలను మరియు మన గ్రహం యొక్క భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి దేశం యొక్క పాత్ర గురించి దాని దృష్టిని తెలియజేస్తుంది. విలువల ఆధారిత నాయకత్వాన్ని అందించగల భారతదేశ సామర్థ్యం మరియు స్థాయిలో అభివృద్ధిని అందించగల సామర్థ్యంపై అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి అపారమైన ఆశలు ఉన్నాయి. ఈ విలక్షణమైన అభివృద్ధి పథాన్ని సాధించడంలో కేంద్రం మరియు రాష్ట్రాలు గణనీయమైన పాత్ర పోషించాయి.భారతదేశ వృద్ధి రాష్ట్రాల అభివృద్ధితో ముడిపడి ఉంది. ప్రధాని తన 76వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించినట్లు... 'మన రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడు, భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఇది వచ్చే 25 సంవత్సరాల భారతదేశం యొక్క సమగ్ర మరియు స్థిరమైన దృష్టికి మార్గదర్శక స్ఫూర్తి అవుతుంది. ఈ దృక్పథాన్ని సాధించడానికి, 8వ పాలక మండలి సమావేశం కేంద్ర-రాష్ట్ర సహకారాన్ని బలోపేతం చేయడానికి మరియు వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వామ్యాలను రూపొందించడానికి ఒక వేదికను అందిస్తుంది.

మానసిక ఆరోగ్యం, శ్రేయస్సుపై ఒక పూట శిబిరాన్ని నిర్వహించిన సిఎస్ఐఆర్ - ఎన్ఐఎస్సిపిఆర్ & ఐడబ్ల్యుఎస్ఎ

న్యూఢిల్లీ, మే26 కార్బన్ డయాక్సైడ్ (బొగ్గుపులుసువాయువు) కేంద్రీకరణ పెరుగడం అన్నది మన హార్మోన్లను, జీవక్రియలను, మొత్తంగా భావోద్వేగ సమతుల్యతను ప్రభావితం చేసిందని, కనుక, ఒత్తిడి, డిప్రెషన్ (స్తబ్దత, వ్యాకులత), ఆందోళన వంటి మానసిక ఆరోగ్య పరిస్థితులు అన్నవి నేడు సర్వసాధారణమయ్యాయని సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్సిపిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్ అన్నారు. మన, మన కుటుంబ, స్నేహితుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం నేటి తక్షణ అవసరమని ఆమె పేర్కొన్నారు.

భారతీయ మహిళా శాస్త్రవేత్తల సంఘం (ఐడబ్ల్యుఎస్ఎ) సహకారంతో సిఎస్ఐఆర్ - నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ (ఎన్ఐఎస్సిపిఆర్) మానసిక ఆరోగ్యం, శ్రేయస్సుపై ఒకపూట నిర్వహించిన శిబిరం ప్రారంభ సెషన్‌లో ప్రొఫెసర్ అగర్వాల్ తన ఆలోచనలను పంచుకున్నారు.

సాధారణంగా మనం భౌతిక ఆరోగ్యం గురించి చర్చిస్తాము, కానీ సామాజిక అపవాదు/ కళంకం అన్నది మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడకుండా చేస్తుంది. కానీ, మానసిక ఆరోగ్యాన్ని విస్మరించడం అన్నది మన భౌతిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయగలదని ప్రొఫెసర్ అగర్వాల్ అన్నారు. మానవ పరిణామం, భావోద్వేగాలు, పర్యావ రణ మార్పులతో దాని సంబంధం గురించి మాట్లాడుతూ, దాదాపు గత రెండు దశాబ్దాలలో భూమాతపై బొగ్గుపులుసువాయువు కేంద్రీకరణ క్రమంగా పెరగడం కనిపించిందని ఆమె అన్నారు. మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు అన్న అంశంపై జరిగిన కార్యక్రమ ప్రారంభ సెషన్‌లో తన ఆలోచనలను పంచుకు ంటున్న సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్సిపిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్

ఈ కార్యక్రమానికి సిఎస్ఐఆర్- నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ ప్రధాన శాస్త్రవేత్త, ఐడబ్ల్యుఎస్ ఎ అధ్యక్షురాలు డాక్టర్ రీనా శర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, ఐడబ్ల్యుఎస్ఎ లక్ష్యాలను చర్చించడమే కాక విజ్ఞానాన్ని సమాజానికి తీసుకువెళ్ళేందుకు తమ సంఘం ఎలా పని చేస్తుందో ఆమె చర్చించారు. మానసిక ఆరోగ్యం గురించి అవగాహనను వ్యాప్తి చేయవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. సమతుల జీవనశైలి ఉ మానసిక ఆరోగ్యం అన్న అంశంపై కేంద్ర ఆయు ర్వేద పరిశోధన సంస్థ పరిశోధనా అధికారి డాక్టర్ అమిత్ మదన్ ప్రత్యేక ప్రసంగం చేశారు. భౌతిక, మానసిక శ్రేయస్సు మధ్య గల సహజ అనుసంధానతను ఆయన వివరించారు. సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్సిపిఆర్ సీనియర్ ప్రధాన శాస్త్రవేత్త, మానసిక ఆరోగ్య శిబిరం కోఆర్డినేటర్ డాక్టర్ కనికా మాలిక్ వందన సమర్పణ చేశారు. మానసిక ఆరోగ్య కార్యక్రమం అనంతరం ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్సిపిఆర్ సిబ్బంది వైద్యులను కలిసి తమ ఆరోగ్య సమస్యలను పంచుకుని, వారితో సంప్రదించారు.

30న కర్నూలులో జగన్ పర్యటన - భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి

అమరావతి, మే26: రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలనీ కర్నూల్ రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్ అన్నారు. ఈ నెల 30 వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లాలోని పత్తికొండలో పర్యటిస్తున్న సంగతి విధితమే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత పరంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు.

పత్తికొండ సెయింట్ జోసెఫ్ స్కూల్ లో రైతు భరోసా కార్యక్రమం జరగనున్న సంధర్భంగా హెలిప్యాడ్, పోలీసు బందోబస్తు, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని , ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు వచ్చే ముఖ్యమైన రహదారులను, రూట్ బందోబస్తులను పరిశీలించారు. పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను చేశారు.

భానుడి భగభగ.. వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

అమరావతి మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో ఎండ ప్రభావం అధికంగా ఉంది. భానుడి ప్రతాపం ఓ వైపు, మరోవైపు వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రతపై ఏపీ విత్తుల నిర్వహణ సంస్థ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తూనే ఉంది. ప్రతీరోజు ఏయే ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందో ప్రజలకు తెలియజేస్తోంది. వడగాల్పులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది. 84 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. మిగిలిన చోట్ల కూడా ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రయాణాల్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బ

56 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సహా 181 మంది కొత్త ఐఐపిఎ సభ్యులు

న్యూఢిల్లీ, మే26 కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఎంఓఎస్ పిఎంఓ, స్పేస్ అండ్ అటామిక్ ఎనర్జీ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఏ) జాతీయ ఛైర్మన్ కూడా వ్యవహరిస్తున్నారు.

56 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సహా 181 మంది ఐఐపిఏ కొత్త సభ్యులను ఆయన ఆమోదించారు.

ఐఐపిఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ 322వ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జితేంద్ర సింగ్ 2021 నవంబర్‌లో రిటైర్డ్ అధికారులకు మాత్రమే ఐఐపిఏ సభ్యత్వాన్ని అందించాలని నిర్ణయించుకున్నందున 700 మందికి పైగా సభ్యులు నమోదు చేసుకున్నారని తెలియజేశారు.

విస్తృత శ్రేణి వయస్సుతో పాటు, మిత్రరాజ్యాలు మరియు రక్షణ సేవలు మరియు అకడమిక్ మరియు వృత్తిపరమైన రంగాల నుండి కూడా తాజా సభ్యత్వం రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.ఐఐపిఏ సౌభ్రాతృత్వానికి నాణ్యమైన మానవశక్తిని తీసుకురావడానికి సభ్యత్వ డ్రైవ్‌ను వేగవంతం చేయాలని ఆయన ఐఐపిఏ ప్రాంతీయ శాఖలను ఆయన కోరారు.

అంతకుముందు డాక్టర్ జితేంద్ర సింగ్ కేంద్రీయ భండార్‌కు చెందిన 101వ శాఖను ఐఐపిఏ ప్రాంగణంలో వివిధ రకాల ఆహార పదార్థాలు మరియు "కర్మయోగి ద్వార్"తో ప్రారంభించారు. 2014లో సమ్మెల్లో కూరుకుపోయిన కేంద్రీయ భాండార్‌ను మూసివేసేందుకు ఒక పేపర్‌ను కూడా ప్రారంభించామని మోదీ ప్రభుత్వం మూర్తి స్థాయిలో రూపాంతరం చెందిందని ఆయన అన్నారు.

కోఆపరేటివ్‌లో రూ.750 కోట్ల టర్నోవర్‌తో 500 శాతం వృద్ధిని నమోదు చేసి ప్రస్తుతం రూ.4000 కోట్ల వ్యాపారం చేస్తోందని మంత్రి వివరించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ కార్యనిర్వాహక మండలి సభ్యులను ఐఐపిఏ యొక్క ఆదేశం ప్రధానంగా విద్యాసంబంధమైనది కాబట్టి రాష్ట్ర శాఖలోని ప్రతి శాఖ తప్పనిసరిగా కార్యకలాపాల క్యాలెండర్‌తో రావాలనే ఆలోచనను అన్వేషించాలని కోరారు.

రోజువారీ పబ్లిక్ డెలివరీ సవాళ్లను ఎదుర్కొంటున్న ఫీల్డ్‌లలో పనిచేస్తున్న అధికారుల కోసం ఇన్‌స్టిట్యూట్ త్వరలో "ఏ మాన్యువల్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్" విడుదల చేయనుందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది సుపరిపాలనకు పూర్తిగా కొత్త ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

అక్టోబర్ 12, 2022న జరిగిన ఈసీ 321వ సమావేశం మినిట్స్‌పై తీసుకున్న చర్యల గురించి మంత్రికి తెలియజేశారు.ఐఐపిఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు భారత ఉప రాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ అధ్యక్షుడిగా మరియు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈ సమావేశానికి ఛత్తీస్‌గఢ్ మాజీ గవర్నర్ శ్రీ శేఖర్ దత్, ఎన్‌బివిస్ఎన్ఏఏ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ ఆర్. కటికితల, శ్రీ టి. ఎం. విజయ్ భాస్కర్, శ్రీ టి. కాలిబన్ శ్రీ కె. కె. సేథీ సహా ఐఐపిఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐఐపిఏ డిజి,ఈసీ మెంబర్ సెక్రటరీ శ్రీ సురేంద్ర నాథ్ త్రిపాఠి మరియు ఐఐపిఏ రిజిస్ట్రార్ శ్రీ అమితాబ్ రంజన్ హాజరయ్యారు. అనేక ప్రాంతీయ శాఖలు కూడా సమావేశానికి వర్చువల్‌గా హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి 141.12 మిలియన్ల రుణంపై సంతకం చేసిన ఏడిబి, భారతదేశం

న్యూఢిల్లీ, మే26 ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడిబి) మరియు భారత ప్రభుత్వం 23.05.2023న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక క్లస్టర్‌లలో రోడ్లు, నీటి సరఫరా వ్యవస్థలు మరియు విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ వంటి అధిక నాణ్యత అంతర్గత మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతుగా వి141.12 మిలియన్ రుణంపై సంతకం చేశాయి. ఈ ఫైనాన్సింగ్ రాష్ట్రంలోని విశాఖపట్నం మరియు శ్రీకాళహస్తి-చిత్తూరు నోడ్‌లలోని మూడు పారిశ్రామిక క్లస్టర్లలో మౌలిక సదుపాయాలను నిర్మించడానికి 2016లో ఏడిబి ఆమోదించిన ప్రోగ్రామ్ కోసం వి500 మిలియన్ల మల్టీ-ట్రాంచ్ ఫైనాన్సింగ్ ఫెసిలిటీ (ఎంఎఫ్ఎఫ్) యొక్క రెండవ విడత.

మల్టీ సెక్టోరల్ విధానాన్ని అవలంబించడం ద్వారా ఈ ఏడిబి ఫైనాన్సింగ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో తయారీ రంగం వాటాను పెంచడానికి, పోటీతత్వాన్ని పెంపొందించడానికి మరియు ప్రాజెక్ట్ లక్ష్య ప్రాంతాలలో ఉద్యోగాలను సృష్టించడానికి పారిశ్రామికీకరణను ప్రోత్సహించడంలో రాష్ట్రానికి సహాయపడుతుంది. ప్రత్యేకించి ఈ ఫైనాన్సింగ్ విశాఖపట్నం నోడ్‌లో 160-హెక్టార్ల రాంబిల్లి మరియు 441హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న నక్కపల్లి పారిశ్రామిక సమూహాలలో అంతర్గత మౌలిక సదుపాయాల అభివృద్ధితో పారిశ్రామిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి సహాయ పడుతుంది. అచ్యుతాపు రం-అనకాపల్లి రహదారి 13.8-కిలోమీటర్లు (కిమీ) విస్తరణ మరియు నక్కపల్లి క్లస్టర్‌కు 4.4-కిమీ యాక్సెస్ రోడ్డును మెరుగుపరచడం వీటిలో ఉన్నాయి. ప్రతిపాదిత క్లస్టర్లలో అంతర్గత మౌలిక సదుపాయాలు అంతర్గత రహదారులు, తుఫాను నీటి కాలువలు, నీటి సరఫరా వ్యవస్థలు మరియు విద్యుత్ విద్యుత్ పంపిణీ వ్యవస్థలను కలిగి ఉంటాయి. శ్రీకాళహస్తి-చిత్తూరు నోడ్‌లో 938 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న చిత్తూరు-దక్షిణ ఇండస్ట్రియల్ క్లస్టర్ యొక్క ప్రారంభ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి మరియు చిత్తూరు-దక్షిణ ఇండస్ట్రియల్ క్లస్టర్‌కు 9.5-కిమీ యాక్సెస్ రహదారిని మరియు నాయుడుపేట ఇండస్ట్రియల్ క్లస్టర్‌లో 8.7-కిమీ యాక్సెస్ రహదారిని మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్ట్ సహాయపడుతుంది.

పెట్టుబడి ప్రమోషన్ కోసం నవీకరించబడిన మార్కెటింగ్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో ఈ ప్రాజెక్ట్ రాష్ట్రానికి మద్దతు ఇస్తుంది మరియు సామాజికంగా మరియు ఆర్థికంగా బలహీన వర్గాలతో సహా వ్యక్తుల నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. తీవ్రమైన వాతావరణంలో పారిశ్రామిక క్లస్టర్ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి, ప్రాజెక్ట్ గ్రీన్ కారిడార్ మోడల్ కార్యాచరణ మార్గదర్శకాలను ఏర్పాటు చేయడంలో మరియు విపత్తు ప్రమాద నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక సుస్థిరత కోసం ఈ కార్యక్రమం ప్రారంభ పారిశ్రామిక క్లస్టర్‌ల నిర్వహణ మరియు నిర్వహణను మెరుగుపరచడానికి ఒక ప్రణాళికను రూపొందిస్తుంది మరియు ప్రక్కనే ఉన్న ప్రాంతాలలో పరిశ్రమ గృహాలతో సహా పారిశ్రామిక మరియు పట్టణ ప్రణాళికలను ఏకీకృతం చేయడానికి లింగ ప్రతిస్పందించే మరియు సామాజికంగా కలుపుకొని ఉన్న మార్గదర్శకత్వంతో కూడిన టూల్‌కిట్‌ను రూపొందిస్తుంది.

తల్లితో కలసి హైదరాబాద్‌కు ఎంపీ అవినాష్ రెడ్డి

అమరావతి, మే26:కడప ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం తల్లితో పాటు కర్నూలు నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. తన తల్లి లక్ష్మమ్మ అనారోగ్య రీత్యా గత ఆరు రోజులుగా కర్నూలు విశ్వభారతి ఆసుపత్రిలో అవినాష్ రెడ్డి ఉంటున్న సంగతి విధితమే. ఈ క్రమంలో మాజీ ఎంపీ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని ప్రశ్నించే నిమిత్తం సిబిఐ ఆయనను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేసింది. దీంతో కర్నూలులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న సంగతి విధితమే. ఇదే సమయంలో వైసీపీ శ్రేణులు అవినాష్‌కు అండగా ఉంటూ విశ్వభారతి హాస్పిటల్ ఎదురుగా మోహరించాయి. శాంతి భద్రతల నేపథ్యంలో స్థానిక పోలీసులు సహకరించకపోవడంతో సిబిఐ బృందం వెనుతిరగాల్సి వచ్చింది.ఇదే సమయంలో ముందస్తు బెయిల్ కోసం అవినాష్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, కేసును హైకోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశించింది. వాస్తవంగా గురువారం వీటిపై విచారణ జరగాల్సి ఉండగా, శుక్రవారంకు వాయిదా పడింది. ఇదే సమయంలో అవినాష్ తల్లి ఆరోగ్యం మెరుగుపడంతో ఆమెకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు తల్లితో కలిసి శుక్రవారం ఆయన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లికి మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు ప్రజలు అనునిత్యం ప్రార్థించారని, కర్నూలు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కడప ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి వెంట కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ఉన్నారు.

యునాని వైద్య వ్యవస్థ అభివృద్ధికి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తోడ్పాటు

న్యూఢిల్లీ, మే26 భారతదేశంలో యునాని వైద్య కేంద్రాలను ప్రోత్సహించేందుకు, ఆధునీకరించేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ (సిసిఆర్‌యుఎం - యునాని వైద్య పరిశోధన కేంద్ర మండలి), బెంగుళూరులోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ (ఎన్ ఐయుఎం -జాతీయ యునాని వైద్య సంస్థ)కు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తోడ్పాటునందించింది. కేంద్ర ప్రాయోజిత పథకమైన (సిఎస్ ఎస్) ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం (పిఎంజెవికె) కింద రూ. 45.34 కోట్ల రూపాయల నిధులను ఇచ్చేందుకు మైనారిటీ వ్యవహారాల శాఖ ఆమోదాన్ని తెలిపింది. ఇది హైదరాబాద్, చెన్నై, లక్నో, సిల్చార్, బెంగుళూరులో ఉన్న యునాని వైద్య కేంద్రాల ఆధునీకరణకు తోడ్పడుతుంది.

మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సిసిఆర్‌యుఎంకు మొత్తం రూ. 35.52 కోట్లను, ఎన్ఐయుఎంకు రూ. 9.81 కోట్లను కేటాయించింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు నాయకత్వం వహిస్తున్న శ్రీ స్మృతి ఇరానీని ఆయుష్ మంత్రిత్వ శాఖ కొనియాడుతూ, ఆమె సమర్థవంతమైన నాయకత్వం కింద మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎంఒఎ పరిధిలోని యునానీ వైద్య కేంద్రాల అభివృద్ధికి నిధులను కేటాయించారని పేర్కొంది.

హైదరాబాద్, చెన్నై, లక్నో, సిల్చార్, బెంగళూరు ప్రాంతాలలో యునాని వైద్యానికి సంబంధించిన వివిధ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిధులను ఆమోదించారు. సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యునానీ మెడిసిన్ (సిసిఆర్‌యుఎం)కు మొత్తం రూ. 35.52 కోట్లను కేటాయించగా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ (ఎన్ఐయుఎం) బెంగుళూరుకు రూ. 9.81 కోట్లను కేటాయించారు.

హైదరాబాదులోని నేషనల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ ఫర్ స్కిన్ డిజార్డర్స్ (చర్మ వ్యాధులకు యునాని వైద్య జాతీయ పరిశోధన సంస్థ)లోని యునాని వైద్య ప్రాథమిక పరిశక్షధనా కేంద్రాన్ని రూ. 16.05 కోట్లను ఏర్పాటు చేయనున్నారు. చెన్నైలోని రీజినల్ రీసెర్చ్ ఆఫ్ యునాని మెడిసిన్‌లో ప్రీక్లినికల్ లాబొరేటరీకి రూ. 8.15 కోట్లను కేటాయించాలని, లక్నోలోని సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్‌లో మస్క్యులోస్కెలిటల్ డిజార్డర్స్కు ఇలాజ్ బిట్ తద్బీర్ (రెజిమెనల్ థెరపీ) కేంద్రం కోసం రూ. 8.55 కోట్లు, సిల్చార్‌లోని రీజినల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్‌లోని చర్మ, జీవనశైలి వ్యాధులకు (రెజిమెనల్ థెరపీ) చికిత్స కోసం ఇలాజ్ బిట్ తద్బీర్ కేంద్రానికి రూ. 2.75 కోట్లను కేటాయించాలని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.

బెంగుళూరులోని ఎన్ఐయుఎంలో రోగులతో తోడుగా వచ్చేవారికి విశ్రామ్ గృహ ను ఏర్పాటు చేసేందుకు రూ. 5.55 కోటలను, మోడల్ యునాని కాస్మెటిక్ కేర్, చిన్నస్థాయి యునాని ఫార్మసీ, యునాని ముడి ఔషధ నిల్వ కేంద్రానికి రూ. 4,26 కోట్లను పొందనున్నారు.

మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సాధికార కమిటీ 02 మార్చి 2023న జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనలను పరిశీలించింది. ఇప్పటికే చెన్నై, లక్నో, సిల్చార్‌లోని సిసిఆర్‌యుఎంలోని మూడు ప్రాజెక్టుల మంజూరు మొత్తం వ్యయంలో మొదటి విడతగా (25%) రూ. 4,86 కోట్లను విడుదల చేసింది. హైదరాబాదుకు సిసిఆర్‌యుఎం ప్రాజెక్టును, బెంగుళూరు ఎన్ఐయుఎంలోని ప్రాజెక్టులకు నిధులను వారి డిపిఆర్‌లను ఆమోదించిన అనంతరం, ఇతర సాంకేతికతలను ఖరారు చేసిన తర్వాత విడుదల చేస్తారు. గుర్తించిన ప్రాంతాలలో సామాజిక మౌలిక, ప్రాథమిక సౌకర్యాల కింద ప్రాంత అభివృద్ధి కార్యక్రమం పిఎంజెవికె.

నాణ్యత కంటే వినియోగదారులకు ముఖ్యమైన సమస్య లేదు: పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, మే26 కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, వాణిజ్యం పరిశ్రమలు జౌళి శాఖల మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నేటి కస్టమర్లు నాణ్యతను డిమాండ్ చేస్తున్నారని, వినియోగదారులకు నాణ్యత కంటే ముఖ్యమైన సమస్య మరొకటి ఉండదని అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 44వ ఐఎస్ఓ కోపోల్కో ప్లీనరీ ప్రారంభోపన్యాసం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతపై దృష్టి సారించడం ద్వారా భారతదేశం ఒక దేశంగా తన భవిష్యత్తును గొప్పగా ప్రభావితం చేయగలదని అన్నారు. పీయూష్ గోయల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, భద్రత సంతృప్తి అన్నీ నాణ్యతపై ఆధారపడి ఉన్నాయని అత్యంత ప్రపంచీకరణ సాంకేతికతతో కూడిన ప్రపంచంలో చాలా ముఖ్యమైనవి. అధిక నాణ్యత గల వస్తువులు సేవలను పొందడం అనేది వినియోగదారుల అతి ముఖ్యమైన ఆందోళన అని వినియోగదారులకు ఈ అంతర్గత అవసరం నెరవేరినప్పుడే సంతృప్తి చెందుతుందని ఆయన అన్నారు. వినియోగదారుల రక్షణ అనేది పాలనలో అంతర్భాగమని అన్నారు. ఇది అథర్వవేదం అర్థశాస్త్రం వంటి ప్రాచీన గ్రంథాలలో గుర్తించబడిన విషయమని, ప్రస్తుత కాలంలో ఈ స్పృహను తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గోయల్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వసిస్తున్నారని, వినియోగదారుల శ్రేయస్సుతో పాటు వినియోగదారుల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని గోయల్ అన్నారు; అందువల్ల, ప్రతిస్పందించే పరిపాలనను స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వినియోగదారుల రక్షణ కోసం పాలసీలను రూపొందించడంలో ఆర్థిక స్థోమత, ఆచరణాత్మకత పరిపూరకరమైన అంశాలు కూడా ముఖ్యమని మంత్రి చెప్పారు. వినియోగదారుల వ్యవహారాల శాఖ గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉందని ఆయన తన దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు, ఎందుకంటే భారతదేశంలోని ప్రతి నివాసి వినియోగదారుడే అన్నారు. వినియోగదారుల వ్యవహారాల శాఖ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) భారతదేశాన్ని గొప్పగా సాధించేలా చేయడంలో గేమ్ చేంజర్ పాత్రను పోషిస్తాయని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఒక ప్రకాశవంతమైన ప్రదేశం అని, ఇది ప్రపంచ నేతలు, బహుపాక్షిక సంస్థలచే గుర్తింపు పొందిందని, దాదాపు ప్రతి అభివృద్ధి చెందిన దేశం భారత్‌తో వాణిజ్యం చేయాలని కోరుకుంటోందని ఆయన అన్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే సమక్షంలో ఈరోజు న్యూఢిల్లీలో బీఐఎస్ నిర్వహిస్తున్న 44వ ఐఎస్ఓ కోపోల్కో ప్లీనరీని పీయూష్ గోయల్ ప్రారంభించారు. వినియోగదారుల వ్యవహారాల రాష్ట్రం, ఆహారం ప్రజా పంపిణీ గ్రామీణాభివృద్ధి, ఐఎస్ఓ సెక్రటరీ జనరల్ సాధ్వి నిరంజన్ జ్యోతి, వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి . సెర్గియో ముజికా, కోపోల్కో చైర్ రోహిత్ కుమార్ సింగ్, మతి. సాడీ డైంటన్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారులు వినియోగదారుల వ్యవహారాలు బీఐఎస్ పాల్గొన్నారు.

వినియోగదారులు కీలక పాత్ర పోషిస్తారని గోయల్ అన్నారు. మహాత్మా గాంధీని ఉటంకిస్తూ, "మా ప్రాంగణంలో కస్టమర్ అత్యంత ముఖ్యమైన సందర్శకుడు, మేము వారిపై ఆధారపడతాము.'' వ్యాపారాలు సమయం కష్టమర్ల అంచనాల డిమాండ్లను ప్రతిబింబించాలి అని ఆయన అన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, రానున్న కొద్ది సంవత్సరాల్లో భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మంత్రి అన్నారు. గోయల్ భారతదేశం బలం అయిన భారీ టాలెంట్ పూల్ నైపుణ్యాలపై ఉద్ఘాటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఒక ప్రకాశవంతమైన ప్రదేశం అని, ఇది ప్రపంచ నేతలు, బహుపాక్షిక సంస్థలచే గుర్తింపు పొందిందని, దాదాపు ప్రతి అభివృద్ధి చెందిన దేశం భారత్‌తో వాణిజ్యం చేయాలని కోరుకుంటోందని ఆయన అన్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే సమక్షంలో ఈరోజు న్యూఢిల్లీలో బీఐఎస్ నిర్వహిస్తున్న 44వ ఐఎస్ఓ కోపోల్కో ప్లీనరీని పీయూష్ గోయల్ ప్రారంభించారు. వినియోగదారుల వ్యవహారాల రాష్ట్రం, ఆహారం ప్రజా పంపిణీ గ్రామీణాభివృద్ధి, ఐఎస్ఓ సెక్రటరీ జనరల్ సాధ్వి నిరంజన్ జ్యోతి, వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి . సెర్గియో ముజికా, కోపోల్కో చైర్ రోహిత్ కుమార్ సింగ్, మతి. సాడీ డైంటన్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారులు వినియోగదారుల వ్యవహారాలు బీఐఎస్ పాల్గొన్నారు.

వేగవంతమైన 5జీ సేవలు ప్రారంభం

న్యూఢిల్లీ, మే26 "21 వ శతాబ్దపు అభివృద్ధి చెందిన భారత దేశానికి రెండు ప్రధాన వ్యవస్థలు అవసరం. మొదటి వ్యవస్థ ఘనమైన మన వారసత్వం. రెండవది, అభివృద్ధి కోసం సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేయడం. ఉత్తరాఖండ్ ఈ రెండు వ్యవస్థలను బలోపేతం చేస్తుంది"" ఇవి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉత్తరాఖండ్ లోని మన లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు.

అభివృద్ధి సాధించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కలను సాకారం చేసేందుకు సాగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ రోజు ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామితో కలిసి కేంద్ర కమ్యూనికేషన్స్ , రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో గంగోత్రి వద్ద 2,00,000 వ 5జీ సైట్ ను, చార్ ధామ్ లో ఫైబర్ కనెక్టివిటీని జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు వ్యక్తిగతంగా, వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

దేశంలో 2022 అక్టోబర్ 1న 5జీ సేవలను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రారంభించిన 8 నెలల్లోనే 700 జిల్లాలలో 2,00,000 సైట్లను ఏర్పాటు చేశారు. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5జీ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా ప్రారంభమైన 5జీ ఆవిష్కరణలో ఇది ఒకటి.

చార్ధామ్ (బద్రీనాథ్, కేదార్నాథ్, గంగోత్రి, యమునోత్రి)లకు ఇప్పుడు 5జి మొబైల్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. చార్ధామ్ యాత్ర మార్గంలో ఏర్పాటు చేసిన టవర్లను కూడా ఇప్పుడు 5జి కి అనుసంధానం చేశారు.

అత్యంత వేగంగా అధిక బ్యాండ్ విడ్త్ తో పనిచేసే ఫైబర్ సౌకర్యం ఈ ప్రదేశాలను సందర్శించే యాత్రికులకు అంతరాయం లేని అధిక ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ సౌకర్యం అందిస్తుంది. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేసిన ఈ చర్య వల్ల ప్రజలకు జీవన సౌలభ్యం కలుగుతుంది. దేవాలయ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలు, యాత్ర జరిగే మార్గంలో వాయిస్, వీడియో కాల్ నాణ్యత ఎక్కువగా ఉంటుంది. తీర్థయాత్రలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ సేవలకు ఎటువంటి అంతరాయం కలగదు. ఘంగారియా నుంచి హేమకుండ్ సాహిబ్ వరకు సాగే నడక మార్గంలో (6 కిలోమీటర్లు) కూడా మొబైల్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ అశ్విని వైష్ణవ్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత టెలికాం రంగం ప్రగతి పథంలో నడుస్తున్నదని అన్నారు.

నిమిషానికి ఒక సైట్ ని ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అత్యంత వేగంగా 5జి సౌకర్యం అందుబాటులోకి తెచ్చిన దేశంగా భారతదేశం గుర్తింపు పొందిందన్నారు. . గంగోత్రి, చార్ ధామ్ లో 2,00,000వ 5జి సైట్ ను ప్రారంభించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 6జి టెక్నాలజీ అభివృద్ధి లో అగ్రగామిగా ఉండాలన్న ప్రధానమంత్రి దార్శనికత కు అనుగుణంగా 6జి టెక్నాలజీలో భారతదేశం 100కు పైగా పేటెంట్లు పొందిందని మంత్రి వివరించారు. ఇది దేశంలోని ప్రతిభావంతులైన ఇంజినీర్లు, ఆవిష్కర్తల శక్తి సామర్థ్యాలను తెలియజేస్తుందని ఆయన అన్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు భారత 4జి/5జి టెక్నాలజీ పై ఆసక్తి చేస్తున్నాయన్నారు. ఉత్తరాఖండ్ లో టెలికాం సేవలు అత్యంత వేగంగా ఏర్పాటు చేయడానికి సహకారం అందించి, వేగంగా అనుమతులు మంజూరు చేసిన ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో టెలికాం సేవలు ప్రారంభించడానికి సహకరించిన సర్వీస్ ప్రొవైడర్లకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి కృతజ్ఞతలు తెలిపారు. చార్ధామ్ లో కల్పించిన సౌకర్యాల వల్ల యాత్రకు వచ్చిన వారు వారి బంధువులు, ప్రపంచంతో సంబంధాలు కలిగి ఉంటారని ఆయన అన్నారు. సంచార్ క్రాంతి పథకంలో భాగంగా మారుమూల గ్రామాలకు కూడా టెలికాం సేవలు అందిస్తున్నామన్నారు. 21వ శతాబ్దంలోని మూడవ దశాబ్దం ఉత్తరాఖండ్ దశాబ్దంగా ఉంటుందని ప్రధాన మంత్రి చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. టెక్నాలజీలో భారత్ ముందంజలో ఉందన్నారు. విపత్తుల నిర్వహణ, రియల్ టైమ్ ప్రాతిపదికన నిఘాకు కూడా పర్వతాల్లో హైస్పీడ్ నెట్ వర్క్ దోహదపడుతుందని ఆయన వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం డిజిటల్ లావాదేవీల్లో 40 శాతం భారత్ లోనే జరుగుతున్నాయన్నారు. 5జీ లో భారత్ ప్రపంచ స్థాయి ప్రమాణాలు నెలకొల్పుతోందని, మొబైల్ తయారీలో భారత్ అగ్రగామిగా నిలిచిందన్నారు.

డివైజ్, డిజిటల్ కనెక్టివిటీ, డేటా రేట్, డిజిటల్ ఫన్డ్ వంటి కీలక అంశాలపై ఆయన ప్రసంగించారు. అంత్యోదయ లక్ష్యాన్ని సాధించడానికి చివరి స్థాయి వరకు ప్రయోజనం అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

దేశంలోని ప్రతి మారుమూల గ్రామానికి, ప్రతి వ్యక్తికి ప్రపంచ స్థాయి టెలికాం సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది.

INTUC చొరవ తోనే 19 శాతం ఎంజిబి అలవెన్స్ లలో 25% పెరుగుదల సాధించాం..

- 11 ఇంక్లైన్ గేట్ మీటింగ్ లో INTUC జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్

గోదావరిఖని, మే26:సింగరేణి అర్జీ 1 లోని 11వ బొగ్గు గనిలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు సదానందం, సంపత్ ఆధ్వర్యంలో కార్మికుల గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐ

పరిశ్రమలకు సకాలంలో అనుమతులు-కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం,మే26: పరిశ్రమలకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ది డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఉ ఎక్స్‌పోర్ట్ ప్రొమోషన్ కమిటీ) సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగింది. జిల్లాలో కొత్త పరిశ్రమలు, పారిశ్రామిక వాడల స్థాపనకు ఉన్న అవకాశాలను, భూముల కేటాయింపు, ఇతర సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పరిశ్రమల కోసం వచ్చిన దరఖాస్తులు ఏ శాఖవద్దా పెండింగ్ ఉండకూడదని, నిర్ణీత కాలవ్యవధిలో వాటిని అనుమతించాలని స్పష్టం చేశారు. పరిశ్రమలు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడల స్థాపనకు పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. కొత్తవలస మండలం బలిఘట్టం, రెల్లి, పెదరావుపల్లి, కంటకాపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత భూములను పరిశీలించి, కేటాయించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని ఆర్‌డిఓను ఆదేశించారు.

అలాగే ఈ భూముల మ్యుటేషన్‌పైనా చర్చించారు. వివిధ పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుపై చర్చించారు. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్, రైస్‌మిల్ క్లస్టర్, బెల్లం క్లస్టర్, మామిడి తాండ్ర క్లస్టర్ తదితర ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. వీటి ఏర్పాటుకు అధికారికంగా అనుమతులు తీసుకోవాలన్నారు..సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ కంపెనీలు ఖర్చుచేసే సిఎస్ఆర్ నిధులపై చర్చించారు. కార్మికశాఖ, జిల్లా ప్రణాళికా శాఖ, కాలుష్య నియంత్రణ సంస్థ, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పరిశ్రమల శాఖ ద్వారా ఖర్చు చేసిన నిధులపై ఆరా తీశారు. ఈ నిధులను విద్య, వైద్య సదుపాయాల కల్పనకు వెచ్చించాలని సూచించారు. దీనికోసం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా శాఖలు వెంటనే ఒక సమావేశాన్ని నిర్వహించి, ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు రూ.98లక్షల విలువైన పారిశ్రామిక రాయితీలకు అనుమతించారు. చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల స్థాపనకోసం ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ట్రైనీ కలెక్టర్ సహోదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ ఆర్.పాపారావు, డిడి నాగేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో మానవాళి మనుగడకు పెనుముప్పు : గూగుల్ మాజీ సీఈవో వార్నింగ్

న్యూఢిల్లీ, మే26 చాట్‌జీపీటీ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) టూల్స్‌కు విశేష ఆదరణ లభిస్తుండగా ఈ టూల్స్‌పై పరిశ్రమ దిగ్గజాలు మిశ్రమంగా స్పందిస్తున్నారు. ఏఐ టూల్స్‌తో కొలువుల కోత తప్పదని పలువురు హెచ్చరిస్తుండగా ఉత్పాదకత మెరుగవుతుందని మరికొందరు సమర్థిస్తున్నారు. ఏమైనా ఏఐ రాకతో చాట్‌జీపీటీ వంటి టూల్స్‌పై టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. గూగుల్ మాజీ సీఈవో ఎరిక్ ష్మిత్ కృత్రిమ మేధస్సు సాధనాల దుష్ప్రభావాలపై ప్రజలను హెచ్చరించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక అస్తిత్వ ప్రమాదాన్ని కలిగిస్తుంది, ఇది పలువురికి హాని తలపెట్టడమే కాదు పెద్దసంఖ్యలో ప్రజలను చంపేస్తుందని హెచ్చరించారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ సీఈవో కౌన్సిల్‌లో ఎరిక్ ష్మిత్ మాట్లాడుతూ ఏఐ పర్యవసానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మానవాళికి పెను ముప్పును కలిగిస్తుందని, పెద్ద సంఖ్యలో ప్రజలకు హాని తలపెట్టడం లేదా దీనిద్వారా మరణాలూ సంభవిస్తాయని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీలో సరికొత్త లోపాలను ఏఐ వ్యవస్థలు కనిపెట్టే ప్రమాదం ఉందని, బయాలజీలో నూతన ఆవిష్కరణలకు బాటలువేస్తాయని అన్నారు.

ఏఐతో మన అస్తిత్వానికే ముప్పు అనేది తన ఆందోళన అని చెప్పుకొచ్చారు. ఏఐతో ఎంతో మందికి హానికరమని ఇది మానవాళిని చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసకారి వ్యక్తుల బారి నుంచి ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఎరిక్ ష్మిత్ కోరారు. ఏఐని ఆయుధంగా వాడటం లేదా దుష్ట పన్నాగాలకు దీన్ని సాధనంగా చేసుకోవడం నిరోధించేందుకు కఠిన నియంత్రణలు అవసరమని అన్నారు

నరకాసురుడినైనా నమ్మొచ్చు.. చంద్రబాబును నమ్మొద్దు.. సీఎం జగన్

అమరావతి, మే26: నరకాసురుడినైనా నమ్మొచ్చు.. కానీ చంద్రబాబును నమ్మొద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు అమరావతి పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా.. వెంకటపాలెం బహిరంగ సభ నుంచి సీఎం జగన్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కుట్రలు చేసి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. పేదల కోసం న్యాయ పోరాటం చేశాం. విజయం సాధించామన్నారు. ఇప్పుడు రూ. ఏడు లక్షల నుంచి 10 లక్షల విలువ చేసే ఇంటి స్థలం.. అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. అమరావతి ఇక మీదట సామాజిక అమరావతి అవుతుందన్నారు. మన అందరి అమరావతి అవుతుందని గర్వంగా చెప్పగలుగుతున్నానిని జగన్ అన్నారు. ఇవి ఇళ్ల పట్టాలే కాదు.. సామాజిక, న్యాయ పత్రాలు కూడా. సామాజిక అమరావతే.. మనందరి అమరావతి అన్నారు. 50,793 మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందజేస్తున్నామన్నారు. సీఆర్డీఏ పరిధిలో 1,402.58 ఎకరాల్లో మొత్తం 25 లేఅవుట్లలో ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. వారం పాటు ఇళ్ల పట్టాల పండుగ కార్యక్రమం ఉంటుందని, ఇళ్లు కట్టడానికి బీజం కూడా ఈ వారంలోనే పడుతుందని అని సీఎం జగన్ ప్రకటించారు. దివంగత మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా.. జులై 8వ తేదీన ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపడతామని సీఎం జగన్ ప్రకటించారు. ఇప్పటికే లే అవుట్లలో మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని, జులై 8వ తేదీ లోగా జియో ట్యాగింగ్ పూర్తి చేస్తామని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు మూడు ఆప్షన్లు ఉంటాయని సీఎం జగన్ వెల్లడించారు. సొంతంగా ఇళ్లు కట్టుకుంటే.. రూ.లక్షా 80 వేలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామని, రెండో ఆప్షన్‌లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమ చేస్తామని, ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. స్టీల్, సిమెంట్, డోర్ ఫ్రేమ్‌లు సబ్సిడీపై అందిస్తామన్నారు. మెటీరియల్ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని సీఎం జగన్ ప్రకటించారు.

గతంలో ఇలాంటి ఆలోచనలు.. గత ప్రభుత్వం ఎప్పుడైనా చూశారా? అని జగన్ అన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో 5,024 మందికి పూర్తైన టిడ్కో ఇళ్లను కూడా అందిస్తున్నామన్నారు. 300 చదరపు అడుగులు ఫ్లాటు కట్టడానికి అయ్యే విలువ దాదాపుగా రూ.5.75లక్షలు అవుతోంది. మౌలిక సదుపాయాల కోసం రూ.1 లక్ష అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం లక్షన్నర ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం లక్షన్నర ఇస్తే.. మిగిలిన డబ్బును బ్యాంకుల నుంచి అప్పుగా తీసుకుని. 20 ఏళ్లపాటు ఆ లబ్ధిదారుడు కట్టుకుంటూ పోవాలన్నారు. మొత్తంగా రూ.7.2లక్షలు చెల్లించాల్సి ఉంటుంది పేదవాడు.. మరి ఇది పేదవాడికి ఇచ్చినట్టేనా అని అన్నారు. చంద్రబాబు చెప్పినట్టు.. టిడ్కో ఇళ్లను పేదవాడికి ఇచ్చినట్టేనా అన్నారు. మరి ఆ ఫ్లాటును పేదవాళ్లకు పూర్తిగా రూ.1కే అక్క చెల్లెమ్మల పేరున రాసిచ్చామన్నారు. కాని చంద్రబాబు, వారి గజదొంగల ముఠాకు, ఎల్లోమీడియా వక్రభాష్యాలు చెప్తూనే ఉందన్నారు. చంద్రబాబు తన పాలనలో ఒక్క ఇంటి పట్టాకూడా ఇవ్వలేదన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలతో మేనిపెస్టో విడుదల చేసి, అందర్నీ మోసం చేశాడన్నారు. ఎన్నికలకు దగ్గరపడే కొద్దీ.. మళ్లీ ఒక మేనిఫెస్టో అంటాడన్నారు. సామాజిక వర్గాలు మీద మోసపూరిత ప్రేమ చూపిస్తాడన్నారు. వారి కోసమే మేనిఫెస్టో అని చంద్రబాబు అంటాడని, మోసం చంద్రబాబును ఎప్పుడూ కూడా నమ్మకండని అన్నారు.

డెహ్రాడూన్ - ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే26 డెహ్రాడూన్ నుంచి ఢిల్లీకి వందే భారత్ ఎక్స్ ప్రెస్‌ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. కొత్తగా విద్యుదీకరణ చేసిన రైలు మార్గాలను జాతికి అంకితం చేసిన ప్రధానమంత్రి, ఉత్తరాఖండ్ ను నూరు శాతం విద్యుత్ రైలు మార్గాల (100% ఎలక్ట్రిక్ ట్రాక్షన్) రాష్ట్రంగా ప్రకటించారు.

డెహ్రాడూన్ – ఢిల్లీ మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభ శుభ సందర్భంగా ఉత్తరాఖండ్ కు చెందిన ప్రతి ఒక్కరినీ ప్రధాన మంత్రి అభినందించారు. ఈ రైలు దేశ రాజధానిని ఉత్తరాఖండ్ లోని దేవ్ భూమితో కలుపుతుందని అన్నారు. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గుతుందని, ఆన్ బోర్డ్ సౌకర్యాలు ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని ఆయన తెలియజేశారు.

జపాన్, పపువా న్యూగినియా, ఆస్ట్రేలియా దేశాల్లో తన మూడు దేశాల పర్యటన గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచం భారత్ వైపు ఎన్నో ఆశలతో చూస్తోందని ప్రధాని ఉద్ఘాటించారు. "ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం , పేదరికంపై పోరాడటంలో భారతదేశం ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా మారింది" అని ప్రధాన మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

కరోనావైరస్ మహమ్మారిని భారతదేశం ఎదుర్కోవడం, దేశంలో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు భారత్ కు రావాలనుకుంటున్న ప్రస్తుత పరిస్థితులను ఉత్తరాఖండ్ వంటి అందమైన రాష్ట్రాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని అన్నారు. వందే భారత్ రైలు కూడా ఉత్తరాఖండ్ కు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దోహదపడుతుందని శ్రీ మోదీ చెప్పారు.

కేదార్ నాథ్ ను తాను సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఈ దశాబ్దం ఉత్తరాఖండ్ దశాబ్దం కాబోతోంది' అని ఆ సందర్భంగా చేసిన ప్రకటనను ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. శాంతిభద్రతలను పటిష్ఠంగా ఉంచుతూ రాష్ట్రం అభివృద్ధి బాటలోపయనించడాన్ని ఆయన కొనియాడారు.

'ప్రపంచ ఆధ్యాత్మిక చైతన్యానికి దేవభూమి కేంద్రంగా ఉంటుంది' అని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సామర్థ్యాన్ని అందిపుచ్చుకునేందుకు కృషి చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. చార్ ధామ్ యాత్రకు యాత్రికుల సంఖ్య పాత రికార్డులను బద్దలు కొడుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. బాబా కేదార్ దర్శనం, హరిద్వార్ లో కుంభమేళా/అర్ధ కుంభమేళా, కన్వర్ యాత్రకు వచ్చే భక్తుల గురించి కూడా ఆయన మాట్లాడారు. చాలా రాష్ట్రాలకు ఇంతమంది భక్తులు రావడం లేదని, ఇది ఒక వరంతో పాటు బృహత్తర కార్యమని ఆయన అన్నారు.

ఈ 'భగీరథ' పనిని సులభతరం చేయడానికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెట్టింపు శక్తి, రెట్టింపు వేగంతో పనిచేస్తోందని ఆయన అన్నారు.

అభివృద్ధికి తొమ్మిది ఆణిముత్యాలు అయిన 'నవరత్నాలకు' ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాన మంత్రి చెప్పారు. కేదార్ నాథ్ –బద్రీనాథ్ ధామ్ లో రూ.1300 కోట్లతో పునరుద్ధరణ ప్రాజెక్ట్ తొలి రత్న అని చెప్పారు. రెండోది, గౌరీకుండ్–కేదార్ నాథ్, గోవింద్ ఘాట్–హేమ్ కుంత్ సాహిబ్ వద్ద రూ.2500 కోట్లతో రోప్ వే ప్రాజెక్టు. మూడవది, మానస్ ఖండ్ మందిర్ మాల కార్యక్రమం కింద కుమావున్ లోని పురాతన దేవాలయాల పునరుద్ధరణ,

నాలుగవది, రాష్ట్రవ్యాప్తంగా హోమ్ స్టేను ప్రోత్సహించడం, రాష్ట్రంలో 4000కు పైగా హోమ్ స్టేలు నమోదయ్యాయి. ఐదవది, 16 ఎకోటూరిజం ప్రదేశాల అభివృద్ధి.

ఆరవది, ఉత్తరాఖండ్ లో ఆరోగ్య సేవల విస్తరణ. ఉధమ్ సింగ్ నగర్ లో త్వరలో ఎయిమ్స్ శాటిలైట్ సెంటర్ ఏర్పాటు,

ఏడోది, రూ.2000 కోట్ల తెహ్రీ నరన్సు అభివృద్ధి ప్రాజెక్టు. ఎనిమిదవది, యోగా, అడ్వెంచర్ టూరిజం రాజధానిగా హరిద్వార్ రిషికేష్ అభివృద్ధి, ఇక తొమ్మిదవది, చివరిది తనక్ పూర్ బాగేశ్వర్ రైలు మార్గం.

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ఊపునిస్తూ ఈ నవరత్నాలను పటిష్టం చేస్తున్నామని చెప్పారు. రూ.12 వేల కోట్లతో చార్ ధామ్ మహాపరియోజన పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఢిల్లీ – డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్ వే ప్రయాణాన్ని వేగవంతంగా, సులభతరం చేస్తుంది. ఉత్తరాఖండ్ లో రోప్ వే కనెక్టివిటీ గురించి కూడా ఆయన మాట్లాడారు. "పర్వత మాల ప్రాజెక్టు రాబోయే రోజుల్లో రాష్ట్ర దశ, దిశ ను మార్చబోతోంది", అని ఆయన అన్నారు.

రూ.16,000 కోట్లతో రిషికేశ్–కర్ణప్రయాగ్ రైల్ ప్రాజెక్టును 2–3 ఏళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాఖండ్ లో ఎక్కువ భాగాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.

కేంద్ర ప్రభుత్వం సహకారంతోఉత్తరాఖండ్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, సినిమా షూటింగ్ డెస్టినేషన్ , వెడ్డింగ్ డెస్టినేషన్ ల హబ్ గా ఎదుగుతోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు ప్రపంచం నలుమూలల నుంచి సందర్శకులను ఆకర్షిస్తున్నాయని, వందే భారత్ ఎక్స్ ప్రెస్ వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించే వారికి రైలు ప్రయాణం మొదటి ఎంపికగా మారిందని, వందే భారత్ క్రమంగా రవాణా సాధనంగా మారుతోందని ప్రధాని పేర్కొన్నారు.

"21 వ శతాబ్దపు భారతదేశం మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా అభివృద్ధిలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలదు" అని ప్రధాన మంత్రి అన్నారు. గత ప్రభుత్వాలు అవినీతి , వారసత్వ రాజకీయాలలో మునిగితేలుతూ మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోలేక పోయాయని ఆయన అన్నారు. భారతదేశంలో హైస్పీడ్ రైళ్లకు సంబంధించి గత ప్రభుత్వాలు భారీ వాగ్దానాలు చేసినప్పటికీ, కనీసం రైలు నెట్వర్క్ నుండి మానవరహిత గేట్లను తొలగించడంలో కూడా అవి విఫలమయ్యాయని, రైలు మార్గాల విద్యుదీకరణ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని ప్రధాన మంత్రి అన్నారు. 2014 నాటికి దేశంలోని రైలు నెట్ వర్క్ లో మూడింట ఒక వంతు మాత్రమే విద్యుదీకరణ జరిగిందని, అందువల్ల వేగంగా నడిచే రైలు గురించి ఆలోచించడం అసాధ్యమని ప్రధాన మంత్రి తెలియజేశారు. "2014 తరువాత రైల్వేలను మార్చడానికి సర్వతోముఖ కృషి ప్రారంభమైంది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దేశంలో తొలి హైస్పీడ్ రైలు కలను సాకారం చేసే పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయని, సెమి హైస్పీడ్ రైళ్ల కోసం మొత్తం నెట్ వర్క్ ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2014కు ముందు సగటున ప్రతి సంవత్సరం 600 కిలోమీటర్ల రైలు మార్గాలు విద్యుదీకరణ అయ్యేవని, నేడు ప్రతి సంవత్సరం 6 వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల విద్యుదీకరణ జరుగుతోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. "ప్రస్తుతం దేశంలోని రైల్వే ట్రాక్ నెట్ వర్క్ లో 90 శాతానికి పైగా విద్యుదీకరణ పూర్తయింది. ఉత్తరాఖండ్ లో మొత్తం 100 శాతం విద్యుదీకరణ సాధించాం" అని ప్రధాన మంత్రి తెలియజేశారు.

సరైన ఉద్దేశం, విధానం, అంకితభావంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రధాని కొనియాడారు. 2014తో పోలిస్తే రైల్వే బడ్జెట్ లో ఇచ్చిన మద్దతు వల్ల ఉత్తరాఖండ్ కు నేరుగా లబ్ధి చేకూరిందన్నారు. 2014కు ఐదేళ్ల క్రితం రాష్ట్ర సగటు బడ్జెట్ రూ.200 కోట్లలోపే ఉండేదని, నేడు రైల్వే బడ్జెట్ ఒక్కటే రూ.5 వేల కోట్లుగా ఉందని, ఇది 25 రెట్లు పెరిగిందని అన్నారు. కనెక్టివిటీ లేకపోవడం వల్ల గ్రామాల ప్రజలు వలస వెళ్లిన కొండప్రాంత రాష్ట్రంలో కనెక్టివిటీ ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు . రాబోయే తరాలకు ఆ ఇబ్బందిని నివారించాలని ప్రభుత్వం కోరుకుంటోందని స్పష్టం చేశారు. మన సరిహద్దులను సులభంగా చేరుకోవడానికి ఆధునిక కనెక్టివిటీ కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని, దేశాన్ని రక్షించే సైనికులకు ఏ విధంగానూ అసౌకర్యం కలిగించరాదని ఆయన పేర్కొన్నారు.

ప్రసంగాన్ని ముగిస్తూ, ఉత్తరాఖండ్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉత్తరాఖండ్ వేగవంతమైన అభివృద్ధి భారతదేశ

శీఘ్రతర అభివృద్ధికి కూడా దోహద పడుతుందని ప్రధాన మంత్రి అన్నారు. దేశ పురోగమనం ఇప్పుడే ఆగిపోదని, దేశం అభివృద్ధి ఇప్పుడే వేగం పుంజుకుందని అన్నారు. యావత్ దేశం వందేభారత్ వేగంతో ముందుకువెడుతోందని, ఇంకా ముందుకు సాగుతుందని ప్రధాన మంత్రి ముగించారు.

ఉత్తరాఖండ్ లో ప్రవేశపెట్టిన తొలి వందేభారత్ ఇదే కావడం విశేషం. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో, ఇది ముఖ్యంగా రాష్ట్రానికి ప్రయాణించే పర్యాటకులకు. సౌకర్యవంతమైన ప్రయాణ సౌలభ్య అనుభవాల కొత్త శకానికి నాంది పలుకుతుంది, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ రైలు కవచ్ టెక్నాలజీతో సహా అత్యాధునిక భద్రతా ఫీచర్లను కలిగి ఉంది. కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ డెహ్రాడూన్ నుండి ఢిల్లీ మధ్య దూరాన్ని 4.5 గంటల్లో చేరుకుంటుంది.

పరిశుభ్రమైన ప్రజా రవాణా సాధనాలను అందించాలనే ప్రధాన మంత్రి దార్శనికతకు అనుగుణంగా, భారతీయ రైల్వే దేశంలో రైలు మార్గాలను పూర్తిగా విద్యుదీకరణ చేయాలనే ప్రయత్నం లో ఉంది. ఈ దిశగా , ఉత్తరాఖండ్ లో కొత్తగా విద్యుదీకరించిన రైలు మార్గాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం రైలు మార్గాల 100 శాతం విద్యుదీకరణ పూర్తి అయింది. విద్యుదీకరణ పూర్తయిన మార్గాలలో రైళ్ల వేగం పెరగడంతో పాటు వాణిజ్య రవాణా సామర్థ్యం కూడా పెరుగుతుంది.

తిరుపతిలో శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుపతి, మే26:తిరుపలోని శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం మిథున లగ్నంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవారి ఆస్థానాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీగోవిందరాజస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ట , రక్షా బంధనం చేపట్టారు.

మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత సందర్భంగా గోవిందరాజస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం ధ్వజారోహణం ఉద్దేశమని పండితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, కంకణభట్టార్, ఎవి.శ్రీనివాసదీక్షితులు, ఆగమ సలహాదారులు, సీతారామాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

సూరత్‌లో ఆత్మహత్య - విజయవాడలో నిందితురాలు

విజయవాడ , మే26: సూరత్‌లోని ఓ మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు కొందరు వ్యక్తులు మార్ఫింగ్ చేసిన ఆమె న్యూడ్ ఫోటోలను సెండ్ చేశారు. వాటిని వైరల్ చేస్తామంటూ బెదిరింపులకు దిగారు.. రోజురోజుకు వాళ్ల వేధింపులు ఎక్కువ అవ్వడంతో ఆమె రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సూరత్‌లోని రాండర్ పోలీసులు ఈ కేసు దర్యాప్తును సీరియస్‌గా తీసుకున్నారు. ఇందులో భాగంగానే ముఠాలోని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి విచారించగా అసలు విషయం బయటపడింది. విచారణలో షాకింగ్ విషయాలు తెలిశాయి. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉంది ఓ మహిళ. ఆమె విజయవాడకు చెందిన ముస్లిం మహిళ మహ్మద్ జుహీ సలీం షేక్‌గా గుర్తించారు.. ఆమె కోసం విజయవాడ వచ్చిన గుజరాత్ పోలీసులు బుర్ఖాలో రెక్కీ నిర్వహించి మరీ ఆమెను అరెస్ట్ చేశారు.

మృతురాలు సూరత్‌లోని వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వర్క్ చేసేవారు. బ్యాంకు లోన్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆమె తన సెల్‌ఫోన్‌లో క్యాష్‌మీ మొబైల్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసినప్పుడు ఆమె సెల్‌ఫోన్‌ను హ్యాక్ చేసి క్లోన్ చేశారు నిందితులు. ఆపై ఆమె మార్ఫింగ్ నగ్న ఫోటోలను ఉపయోగించి బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డారు. ఈ కేసు విచారణలో బీహార్‌లోని జాముయి ప్రాంతానికి చెందిన ముగ్గురు నిందితుల అభిషేక్ కుమార్ సింగ్, రోషన్ కుమార్ సింగ్, సౌరభ్ గజేంద్ర కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు.

వారిని విచారించగా.. మరో నలుగురు నిందితులు అంకిత్ రేషంకుమార్, లక్కీర్ ట్రేడర్స్, జుహీ షేక్, శంతను జోంఘులేల పాత్ర వెలుగులోకి వచ్చింది. జూహీ షేక్ లొకేషన్ ట్రేస్ చేయగా ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ పంజా సెంటర్‌లో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. రాండర్ పోలీసుల విజయవాడకు వచ్చి మారువేషంలో సంచరించి జుహీ షేక్‌ను అరెస్ట్ చేశారు. విజయవాడలోని కోర్టు నుంచి ట్రాన్సిట్ రిమాండ్ తీసుకున్న తర్వాత మంగళవారం రాత్రి నిందితురాలిని సూరత్‌కు తీసుకొచ్చారు. జూహీ షేక్ సోషల్ మీడియా ఖాతాలు, జిమెయిల్ ఐడిని తనిఖీ చేయగా, ఆమెకు పాకిస్తాన్‌కు చెందిన జుల్ఫికర్ అనే వ్యక్తితో సంబంధం ఉందని రాండర్ పోలీసులు గుర్తించారు. ఆమె క్రిప్టో కరెన్సీ ద్వారా జుల్ఫికర్‌కు డబ్బు బదిలీ చేసేదని తేల్చారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసులు వేట కొనసాగుతుంది.

నల్లగొండ కాంగ్రెస్ నాయకులు వృద్ధ జంబుకాలు : మంత్రి జగదీష్ రెడ్డి ఎద్దేవా

నల్లగొండ , మే26:నల్లగొండ కాంగ్రెస్ నాయకులు వృద్ధ జంబుకాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. వారి హయాంలోనే జిల్లాలో ఫ్లోరోసిస్, కరువు పెరిగిందని ఆరోపించారు. జిల్లాలోని మిర్యాలగూడెం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు స్థానిక శాసనసభ్యులు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎన్నడూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించలేదని దుయ్యబట్టారు.

ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవులు, బీ ఫారాల కోసం నాటి నాయకులు అధిష్టానం వద్ద నోరు మెదపలేదని ఆరోపించారు. వరుసగా 16 ఎండ్లు పంట పొలాలు ఎండ బెట్టింది వీరి పాలనలోనే విమర్శించారు. మరో వైపు డబుల్ ఇంజిన్ సర్కార్ బీజేఎ పాలన లో 35 నుంచి 40 శాతం పస్తులే ఉంటున్నారని తెలిపారు.

తెలంగాణాలో అభివృద్ధి అంటే 2014 కు ముందు వెనుక చూడాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి

ఏపీ ప్రభుత్వ సలహాదారులపై కాంగ్రెస్ నేత తులసిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం

అమరావతి మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ ప్రభుత్వ సలహాదారులపై కాంగ్రెస్ నేత తులసిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మీడియతో మాట్లాడారు. "సలహాదారులు కాదు.. స్వాహాదారులు. ఒక్కమైనారిటీ శాఖకే నలుగురు సలహాదారులా! వైసీపీ నాయకులకు ఉపాధి హామీ పథకం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కడు దయనీయం. మింగమెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లు ఒక్కొక్క సలహాదారుని మీద నెలకు రూ.5 లక్షలు ఖర్చు. సలహాలు ఇచ్చిందీ లేదు.. స్వీకరించిందీ లేదు. కోర్టులు అక్షింతలు వేసినా పట్టించుకోవడం లేదు. సలహాదారుల నియామకానికి స్వస్తి పలకాలి.'' అని ఆయన కోరారు.ఒక వైపు పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానించకుండా మోడీ ప్రభుత్వం భారత రాష్ట్రపతిని అవమానిస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీ ప్రాపకం కోసం ప్రాకులాడడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి భజన్ రెడ్డిగా.. చంద్రబాబు చెక్క భజన బాబుగా మారడం శోచనీయమని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీరణకు వ్యతిరేకంగా "చలో కొత్తగూడెం" ను జయప్రదం చేయండి..

– ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని,మే26: సింగరేణి ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీరణకు వ్యతిరేకంగా జూన్ 4 న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు.

శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని 2వ గని, ఏరియా వర్క్ షాప్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీరణకు వ్యతిరేకంగా జూన్ 4 న కొత్తగూడెం లో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్, పర్లపెల్లి రామస్వామి, పెద్దెల్లి శంకర్, పొన్నాల వెంకటయ్య, మానాల శ్రీనివాస్, బలుసు రవి, బండారి శ్రీనివాస్, డి.సాయన్న, ఎల్.రాజకిషోర్, బుర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ఆస్పత్రి నుంచి అవినాష్ రెడ్డి తల్లి డిశ్చార్జ్.. హైదరాబాద్‌కు తరలింపు

కర్నూలు మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కర్నూలు ఆస్పత్రి నుంచి కడప వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి డిశ్చార్జ్ అయ్యారు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఏఐజీ ఆస్పత్రికి శ్రీలక్ష్మిని కుటుంబ సభ్యులు తరలించారు. ఏఐజీ ఆస్పత్రిలోనే ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్నారు.ఇదిలా ఉండగా.. వైఎస్ భాస్కర్‌రెడ్డికి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం భాస్కర్‌రెడ్డి చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బీపీ పెరగడంతో ఉస్మానియాలో వైద్యులు చికిత్స అందించారు. చికిత్స తర్వాత భాస్కర్‌రెడ్డిని పోలీసులు మళ్లీ జైలుకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం రేపు నిమ్స్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.

రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే కేంద్ర పథకాలకు పేర్లు నిర్ణయించాలి : చత్తీస్‌ఘడ్ సీఎం

న్యూఢిల్లీ, మే26 రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించిన తర్వాతే కేంద్ర పథకాలకు పేర్లను ఖరారు చేయాలని చత్తీస్‌ఘఢ్ సీఎం భూపేష్ బాఘేల్ (ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి) కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గతంలో పలు పథకాలకు కేంద్రమే పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చేదని ఆపై కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులను సమకూర్చేవని సీఎం పేర్కొన్నారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులు ఇస్తుండగా రాష్ట్రాలు 50 శాతం నిధులను ఆయా పథకాలకు కేటాయిస్తున్నాయని తెలిపారు. పథకాలకు కేంద్రం, రాష్ట్రాలు సమానంగా నిధులు భరిస్తుండగా ఆయా పథకాలకు కేంద్ర ప్రభుత్వమే ఎందుకు పేర్లను నిర్ణయిస్తోందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు చేపట్టిన తర్వాతే పథకాలకు పేర్లను ఖరారు చేయాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు.

బంగారం దుకాణాల్లో పింక్ నోట్ హల్‌చల్.. భారీగా పెరిగిన కొనుగోళ్లు..!

హైదరాబాద్, మే26: వారం రోజులుగా హైదరాబాద్‌లోని జ్యువెలరీ ఆభరణాల దుకాణాలు కళకళలాడుతున్నాయి. 25 శాతం బంగారం బిస్కెట్ల కొనుగోళ్లు పెరిగాయి. 15 శాతం ఆభరణాల విక్రయాలు పెరిగాయి. దీనికి రూ.2000 కరెన్సీ నోటును మార్కెట్‌లో చలామణి నుంచి ఉపసంహరిస్తూ ఆర్బీఐ గతవారం నిర్ణయం తీసుకోవడమే కారణంగా కనిపిస్తున్నది.

బ్యాంకుల్లో రూ.2000 నోటు మార్పిడికి, డిపాజిట్లకు ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. రూ.20 వేల వరకు రూ.2000 కరెన్సీ నోట్ల మార్పిడికి అనుమతి ఇచ్చిన ఆర్బీఐ.. డిపాజిట్లపై ఎటువంటి పరిమితుల్లేవని పేర్కొంది. అయితే, ఆదాయం పన్నుశాఖ నిబంధన ప్రకారం రూ.50 వేలకు పైగా డిపాజిట్లు చేస్తే పాన్ కార్డు సమర్పించడం తప్పనిసరి. ప్రతి రోజూ ఒక వ్యక్తి రూ.2 లక్షల్లోపు నగదుతో బంగారం కొనుగోలు చేయొచ్చు. రూ.2 లక్షలు దాటితే మాత్రం పాన్ లేదా ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది.

ఈ పరిస్థితుల్లో రూ.2000 నోట్లను చూస్తేనే హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల దుకాణాలు, షాపింగ్ మాల్స్ పెదవి విరుస్తున్నాయి. తొలుత పెట్రోల్ బంకుల్లో కన్నమర్లు రూ.2000 నోట్లు మార్చుకోవడానికి ప్రయత్నించారు. కానీ ప్రతి రోజూ రూ.2000 నోట్లతో పెట్రోల్ నింపుకోవడానికి ప్రయత్నించడం పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు ఇబ్బందికరంగా మారింది. వారు సైతం రూ.2000 నోట్లను తమ బ్యాంకు శాఖల్లో డిపాజిట్లు చేయాల్సి ఉంటుంది. అందుకు బ్యాంకులు, ఆదాయం పన్నుశాఖ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. దీనికితోడు ప్రతి ఒక్కరికీ చిల్లర మార్చి ఇవ్వాలన్నా సాధ్యం కాని పరిస్థితి నెలకొంది.

రూ.2000 కరెన్సీ నోట్ల మార్పిడికి, డిపాజిట్లకు ఎటువంటి నిబంధనలు, మార్గదర్శకాల్లేవని ఆర్బీఐ చెప్పినా.. ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వంటి బ్యాంకులు నోటిఫికేషన్లు జారీ చేసినా.. కొన్ని బ్యాంకులు ప్రత్యేకించి ప్రైవేట్ బ్యాంకులు సొంతంగా నిబంధనలు అమలు చేస్తున్నాయి. 2017 మార్చి తర్వాత రూ.2000 కరెన్సీ నోట్ల చలామణి మార్కెట్లో దాదాపుగా పూర్తిగా తగ్గిపోయింది. సామాన్యులెవరి వద్ద రూ.2000 నోట్లు అందుబాటులో లేవు. ఫలితంగా సామాన్యులు దాదాపు రూ.2000 కరెన్సీ నోట్లను మరిచిపోయారన్న మాటలు వినిపిస్తున్నాయి.

వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ లు మాత్రమే భారీగా బంగారం కొనుగోళ్లు చేస్తున్నారు. ప్రముఖుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ఆభరణాల దుకాణాలు సైతం ఆఫర్లతో కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే కేసీఆర్ సంకల్పం

– ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం కెసిఆర్ ను కలిపే బాధ్యత మాదే

– ఏ సమస్య వచ్చినా జర్నలిస్టులకు అండగా ఉంటా

– రాజ్యసభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అభినందన సభలో..ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, మే25: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో సుమారు 14వేల మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) అన్నారు.

రాజ్యసభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసం వద్ద ఏర్పాటుచేసిన జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో ఎంపీ వద్దిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంలో జనవరి 18న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ ఒక ప్రభంజనం అని, ఆ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టులకు వరాలు కురిపిస్తూ ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించడం, వాటికి సంబంధించి విధివిధానాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల పట్టాల పంపిణీ జరుగుతుందని అన్నారు. త్వరలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఖమ్మం జర్నలిస్టులందరినీ హైదరాబాదు తీసుకుని వెళ్లి కెసిఆర్ తో మాట్లాడించి ఆయనకు కృతజ్ఞత తెలియజేసే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ లను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి వారు దృష్టికి తీసుకువెళ్లానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చాడంటే అవి పరిష్కారం పొందుతాయన్నారు. ఖమ్మం జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.

జర్నలిస్టులు లేనిదే ఒక రాజకీయ నాయకునిగా ఎదిగే పరిస్థితి లేదని, నేను ఈ స్థాయికి రావడానికి సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముందుకు వచ్చి అనేక సందర్భాల్లో జర్నలిస్టులను ఆదుకున్న మనసున్న మారాజు అని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో జర్నలిస్టులందరికీ నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసి ఆదుకున్నాడని, ఏ ఆపద వచ్చినా, అనారోగ్య సమస్యలు వచ్చినా ఆర్థికంగా సాయం చేసి అండగా నిలిచారని వద్దిరాజును అభినందించారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనేక సామాజిక కార్యక్రమా లు నిర్వహించడం వల్ల ప్రజల ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉన్నాయని, ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భం గా జర్న లిస్టులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను శాలువాలు కప్పి పూల బొకేలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, టెంజూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, విజేత, రాజేంద్రప్రసాద్, టెంజూ జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, కరిష అశోక్, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సాక్షి రాజు, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, భారతి, సంతోష్, ముత్యాల కోటేశ్వరావు, బండి కుమార్, మోహన్, గణేష్, కృష్ణారావు, ఖాసిం, అంతోటి శ్రీనివాస్, వేణు, యాదగిరి, వేల్పుల నాగేశ్వరావు, పురుషోత్తం, సంపత్, ఉపేందర్, ఆర్కే, శ్రీనివాస్, జీవన్ రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నదులను ఆరాధించడం మహా భాగ్యం

నిజామాబాద్, మే26: వైదిక సంస్కృతి లో నదులను ఆరాధించడం మన అదృష్టమని, నదులను, వనాలను తల్లిగా భావించి ఆరాధించడం నాగరికతను మించి ఎదిగిన గొప్ప సంస్కారమని గోదావరి హారతి ఉత్సవ కమిటీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎల్. వీరగోపాల్ అన్నారు. జూన్ 3 నుంచి 8 వరకు కొనసాగే గోదావరి హారతి యాత్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. నగరంలోని ఓ హోటల్ లో గోదావరి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గోదావరి హారతి యా త్రపై నిర్వహించిన ఇందూరు జిల్లా సమావేశానికి బాసర వైశ్య సత్రం ట్రస్టు చైర్మన్, నిఖిల్ సాయి హోటల్ యజమాని మూధ నాగభూషణం గుప్తా, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ త్రివేణి, గోదావరి ఉత్సవ కమిటీ జిల్లా అధ్య క్షుడు రచ్చ తిరుపతిలు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు.

జూన్ 3 నుంచి జూన్ 8 వరకు తల్లి గోదావరి పిలుస్తుంది రా.. కదలి రా.. అనే కార్యక్రమాన్ని కందకుర్తిలో జూన్ 3న ప్రారంభిస్తామని ఈ యాత్ర బాసర, గొమ్మిర్యాల, ధర్మపురి, కాళేశ్వరం, రామన్న గూడెం, భద్రాచలం లో జూన్ 8న ముగిస్తామని పేర్కొన్నారు.

గోదావరి యాత్ర జూన్ 3 శని వారం త్రివేణి సంగమ క్షేత్రమైన కందకుర్తిలో ప్రారంభమవు తుందని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ నిర్మాణ నిర్మాత డాక్టర్ కేశవరావు బలిరాం హెగ్డే వార్ పూర్వీకులు పవిత్ర గోదా వరి తీరాన ఉన్న కందకుర్తిలో వేంచేసి ఉన్న శ్రీరామచంద్రుని అర్చకులు ఈ యాత్ర ప్రారంభిం చనున్నారని తెలిపారు. యాత్ర లోని కార్యక్రమాలు ప్రతి క్షేత్రం లో జనసభ సదస్సులు పెద్దల మార్గదర్శనం.. గోదావరి తీరాన ప్రతి సాయంత్రం సామూహిక హారతి ఉంటుందని అన్నారు ఈ యాత్రలో వేలాది భక్తులు పాల్గొననున్నారని, ఈ పుణ్య గోదావరి నది తీరాన జరిగే యాత్రలో పాల్గొని హారతులు ఇచ్చి పరవశించి ధన్యులం అవుదామని కోరారు. రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహి స్తున్న గోదావరి నది జలవన రులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను గుర్తిచాలన్నారు. ప్రధాన కార్యదర్శి ఎల్. వీరగోపాల్..మాట్లాడుతూ.. మన జిల్లాలో మొట్ట మొదటి సారి త్రివేణి సంగమం లో హారతి కార్యక్రమంలో పాల్గొ నడం పూర్వజన్మ సుకృతం అన్నారు. గోదావరి హారతి తరతరాల వరకు కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. రాబోవు కార్యక్రమాలు 750 కిలో మీటర్ల యాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా వాసులం అదృష్టవంతులని అందరు పాల్గొని ధన్యులవ్వాలని కోరారు. గోదావరి నదిని కాపా డుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, ప్లాస్టిక్ నుంచి మురికి నుంచి గోదావరిని శుభ్రపరుచు కోవాలని అన్నారు. అనంతరం హారతి కార్యక్రమాని కి సంబంధించి కర పత్రాలను, వాల పోస్టర్ లను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ దేవ గౌడ్, డాక్టర్ కొండ ఆశన్న, సుబ్బారావు, స్వాగత్ సమితి చైర్మన్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రామారావు, గుమ్మిర్యాల్ సర్పంచ్ రాజారెడ్డి, నీల సర్పంచ్ రాఘు వేందర్, ఉప సర్పంచ్ నాగ భూషణం, రాజ్ కుమార్ శుభే దార్, లక్ష్మారెడ్డి, పంచ రెడ్డి రాము, ఇందల్ వాయి కిషన్, కందకుర్తి, నీల, బొర్గం, సాటపూర్ గ్రామాలకార్య నిర్వహకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

మెదక్, మే26: (నేటినిజం ప్రతినిధి):ధాన్యం కొనుగోళ్ల పక్రియ మరింత వేగవంతం చేసి జూన్ 2 నాటికి పూర్తయ్యేలా చూడవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మండల ప్రత్యేక అధికారులు, ఆర్.డి.ఓ.లు, తహసీల్దార్లు, డిఎస్పీలకు సూచించారు. శుక్రవారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం పై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ మిల్లుల వద్ద హమాలీలలను అధిక సంఖ్యలో పెట్టుకొని ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన అయ్యేలా తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గిర్దావర్లు మిల్లుల వద్ద ఉండే పర్యవేక్షిస్తూ మిల్లర్లను పురమాయించాలని అన్నారు.

అన్ లోడింగ్ ఎంత త్వరగా అయితే అంత త్వరగా తిరిగి కొనుగోలు కేంద్రాలకు లారీలు తరలించి లోడింగ్ చేసి పంపుటకు వీలవుతుందని అన్నారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం అయిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా తక్షణమే దించుకొని ట్రక్ షీట్ ఇచ్చేలా నిరంతరం పర్యవేక్షిస్తూ మండల వారీగా, మిల్లు వారీగా రోజు వారి లోడింగ్, అన్ లోడింగ్ నివేదిక అందజేయవలసినదిగా జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నుండి రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని కేంద్రం నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఎక్కడైనా మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో అలసత్వం వహిస్తే నోటీసులు జారీ చేయాలన్నారు. గత సీజనుతో పోలిస్తే ధాన్యం సేకరణ అధికంగా ఉన్న అక్కడక్కడా రైతులు ధర్నాకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, అటువంటి సునిశిత కేంద్రాలను గుర్తించి అనవసరంగా ధర్నాలు, సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా రెవెన్యూ అధికారులకు సూచించారు. ధాన్యం ఎక్కువగా ఉన్న కేంద్రం నిర్వాహకులు తూకం వేసి గన్ని బ్యాగులో ధాన్యం నింపి రెడీగా పెట్టుకోవాలని, లారీలు వచ్చిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులలకు తరలించాలన్నారు. అధికారులు కూడా గన్ని సంచుల కొరత లేకుండా, లారీల సమస్య తలెత్తకుండా నిరంతరం మానిటరింగ్ చేస్తూ ధాన్యం ఎక్కువగా ఉన్న కేంద్రాలకు త్వరగా లారీలను పంపాలని అన్నారు. ప్రతి మిల్లు వద్ద పోలీసులను పెట్టి త్వరగా అన్ లోడింగ్ జరిగేలా అధికారులు మానిటరింగ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి, మిల్లులకు ట్యాగింగ్ చేసిన జిల్లాలోని 65 మిల్లులలో సంబంధిత మిల్లర్లు మూతపడిన అల్యూమినియం ఫ్యాక్టరీ, ఖండసారి షుగర్ ఫ్యాక్టరీ, బొల్లారం లోని గోదాములలో ధాన్యం భద్రపరచవలసినదిగా సూచించారు. కాగా రేషన్ బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నదని కొన్ని నిరాధార వార్తలు వస్తున్నాయని, వాటిని నమ్మరాదని కలెక్టర్ తెలిపారు. బలవర్ధకమైన పోర్టిఫైడ్ రైస్ ను సాధారణ బియ్యంలో మిళిత చేసి రేషన్ కార్డుదారులకు అందిస్తున్నామని, ఇది గమనించాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్ ఓ శ్రీనివాస్, డిఆర్ డిఓ , డిసిఓ , ఆర్.డి.ఓ.లు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, కేంద్రం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

ప్రజలు ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న ప్రభుత్వం

వరంగల్, మే26: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు ఆధ్వర్యంలో ఎంపీపీ అప్పారావు, జడ్పిటిసి మార్గం భిక్షపతి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కంటి సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ఈ కార్యచరణకు శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ని కొనియాడారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులకు కళ్ళజోడు పంపిణీ చేశారు. వారి వెంట ఎంపిటిసి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ముగిసిన స్మార్ట్ కిడ్జ్ సమ్మర్ క్యాంపు

– పది అంశాలలో నైపుణ్యాలు పెంచుకున్న విద్యార్థులు

ఖమ్మం, మే25: (నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారం ఉత్సాహంగా ముగిసింది. ఈ నెల రోజులపాటు విద్యార్థులకు అబాకస్, కాలిగ్రఫీ, ఇంస్ట్రుమెంటల్ మ్యూజిక్, ఇంగ్లీష్ ఒకాబ్లరీ, డాన్స్, చెస్, డ్రాయింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, పెయింటింగ్, యోగ అంశాలలో విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతూ శిక్షణ ఇచ్చారు. అనుభవం గల శిక్షకులు విద్యార్థులను అన్ని అంశాలలో ప్రతిభను పెంచారు. శుక్రవారం సాయంత్రం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందించి అభినందించారు. ఈ సందర్భంగా చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... విద్యార్థులను పుస్తకాల్లోని పాఠాలకే పరిమితం చేయకుండా ఆల్ రౌండ్ డేవలప్మెంట్ కోసం అన్ని అంశాలలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడానికి ఈ సమ్మర్ క్యాంపును ఉత్సాహంగా నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు సమ్మర్ క్యాంపులో అన్ని అంశాలలో నైపుణ్యాలు పెంచుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్ శుక్రవారం ఆనందోత్సవాలతో ముగిసిందని తెలిపారు. సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంగీత వాయిద్యాలు, నృత్యాలు అందరిని అలరించాయి.

ఫలించిన మంత్రి పువ్వాడ కృషి...

– ఖమ్మం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయిస్తూ జీవో జారీ

– క్యాబినెట్ తీర్మానం చేసిన వారం రోజుల్లో జీవో సాధించిన మంత్రి పువ్వాడకి టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)తరఫున అభినందనలు, కృతజ్ఞతలు

– వందల మంది జర్నలిస్టు కుటుంబాల్లో చిరునవ్వులు నింపిన మంత్రి పువ్వాడ

– త్వరలో సహకారం కాబోతున్న జర్నలిస్టుల సొంత ఇంటి కల

ఖమ్మం, మే25: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా జర్నలిస్టుల చిరకాల కల నెరవేరబోతుంది. ఇళ్ల స్థలాల పంపిణీకి నడుం బిగించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అలుపెరుగని పోరాటం చేసి గత వారం క్యాబినెట్ తీర్మానం చేయిం చారు. సరిగ్గా వారం రోజులు తిరగకముందే జీవో తీసుకొచ్చారు. ఖమ్మంలో ఏర్పాటైన కెసిఆర్ హౌసింగ్ సొసైటీకి 23 ఎకరాల స్థలాన్ని బద్రాయిస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని టీజేఎఫ్ స్వాగతిస్తోంది. అనునిత్యం జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని, ఇతర ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులను టీజేఎఫ్ మనస్ఫూర్తిగా అభినందిస్తోంది. క్యాబినెట్ ని ఒప్పించడం అంతే స్పీడుగా ప్రభుత్వం నుంచి జీవో రాబట్టడం అనేది జర్నలిస్టులు సాధించిన ఒక గొప్ప విజయంగా నిలిచిపోతుంది. గత రెండు దశాబ్దాల నిరీక్షణకు తరలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఖమ్మంజిల్లా కమిటీ మరొకసారి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతోంది. ప్రతి జర్నలిస్టు సోదరుడు సంయమనం పాటించి సీనియారిటీ ప్రకారం సభ్యత్వం పొంది ఇంటి స్థలం దక్కించుకోవాలని టీజేఎఫ్ పిలుపునిస్తోంది. ఇట్టి కార్యక్రమంలో ఒక ట్రేడ్ యూనియన్ గా టీజేఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుంది. అర్హులైన ప్రతి జర్నలిస్టు సోదరుడికి ఇంటి స్థలం దక్కేలాగా టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) అండగా ఉంటుంది. నోటి దాకా వచ్చిన ముద్దను చెడగొట్టాలని నోట్లో మట్టి కొట్టాలని అనేక శక్తులు వ్యక్తులు కుట్రలు పన్నుతుంటారు. విచక్షణ కలిగిన జర్నలిస్టులుగా ఎప్పటికప్పుడు వాటిని భగ్నం చ

ఇటీవల కాళ్ళకూరి నారాయణరావు నాటకత్రయ సమాలోచనము " పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న రచయిత డాక్టర్. జోస్యుల కృష్ణబాబు, ఆవిష్కర్త : సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకెంగారమోహన్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్. రెంటాల శ్రీవేంకటేశ్వరరావు, గనారా, కొత్త శివ, డాక్టర్. సీతారామస్వామి , డి.ఎస్.పి. రావు, చేబియ్యం సుబ్రహ్మణ్యం మొ:వారు పాల్గొన్నారు.

పేదల సొమ్ము పెద్దలకు దోచిపెడుతున్న ప్రధాని.. మంత్రి వేముల

నందిపేట్, మే26: నరేంద్ర మోడీ భారతదేశంలోనే అసమర్థత ప్రధాని అని.. పేదల పొట్టను కొట్టి పెద్దలకు పంచి పెడుతున్నాడని రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నందిపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు మండపంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కోసమే పేదల కోసం కాదని పేదల కష్టాన్ని దోచుకొని , ఆదాని, అంబానీలకు పెడుతున్నారు అని అన్నారుఅన్నారు. దీంతోపాటు 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు 1200 రూపాయలకు పెంచారన్నారు. అలాగే పెట్రోల్ ధరలు 50 నుండి 110 రూపాయల వరకు పెంచడంతో మధ్యతరగతి కుటుంబీకులకు భారమైందన్నారు.భారతదేశంలో ఈ రాష్ట్రంలో లేని దళిత బంధు, బీడీ పెన్షన్, వృద్ధాప్య పెన్షన్, రైతుబంధు, తదితర పథకాలను కెసిఆర్ ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి పథకాలు దేశంలోని ప్రతి రాష్ట్రంలో ప్రారంభించడానికి బిఆర్ఎస్ పార్టీ కంకణం కట్టుకుందని, కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సమాయత్తమయ్యారన్నారు. మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా అన్నారు ఏదైనా సరే పేద ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న పనులు ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు: ఈ కార్యక్రమంలో: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, జడ్పిటిసి, ఎర్రం, యమునా, ఎంపీపీ, వాకిడి సంతోష్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

- 250 మందికి పైగా అథ్లెటిక్స్ హాజరు
- పోటీలను ప్రారంభించిన అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి,చైర్మన్ నున్నా రాధాకృష్ణ

ఖమ్మం, మే25: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రస్థాయి 9వ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలు గురువారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, డీవైఎస్ఓ ఎం.పరంధామరెడ్డి, రాష్ట్ర ఉపాధ్య క్షుడు కె.మహీధర్, జిల్లా చైర్మన్ నున్నా రాధాకృష్ణ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ..ఒత్తిడికి లోను కాకుండా ప్రతిభను మెరుగు పరుచుకునేందుకు అథ్లెట్లు కృషి చేయాలన్నారు. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పోటీ పడుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. ఇదేవిధంగా ప్రతిభను మెరుగుపరుచుకుంటే దేశానికి మరిన్ని పతకాలు సాధించొచ్చని చెప్పారు.

డీవైఎస్ఓ ఎం.పరంధా మరెడ్డి మాట్లా డుతూ..క్రీడాకారులు రాణించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఆథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ నున్నా రాధాకృష్ణ మాట్లాడుతూ... ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 250మంది పురుషులు, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారని తెలిజేసారు. ఈకార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండీ.షఫీక్ అహ్మద్, అథ్లెటిక్స్ కోచ్ ఎండీ.గౌస్, పాటు వెంకటేశ్వరెడ్డి, మల్లెంపాటి సత్యనారాయణ, దుర్గ, ఎం.సుధాకర్, చంద్రకళ, కృష్ణయ్య, రవి, నక్కావెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

– తొలిరోజు విజేతలు వీరే..

రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ మీట్లో భాగంగా తొలిరోజు ఈవెంట్లలో గెలుపొందిన వారి వివరాలిలా ఉన్నాయి.

పురుషుల 100 మీటర్ల పరుగు పందెంలో మనే దినేష్(రంగారెడ్డి),ఎస్కే. లాలా పాషా,చింత నవీన్ కుమార్(ఖమ్మం),800 మీటర్ల పరుగులో వర్సరాజు(భద్రాద్రి కొత్తగూడెం),కుసం రవి(జయశంకర్ భూపాలపల్లి),పి.నందీప్ (హన్మకొండ),5వేల మీటర్ల పరుగులో సుంభ్ (తెలంగాణ అథ్లెటిక్స్ అకాడమీ–టీఏఏ), ఎం.విసయ్(కరీంనగర్), వి.ధనుష్(నల్లగొండ), డిస్కస్ త్రోలో అజయ్ కుమార్(టీఏఏ),సీ.హెచ్. ప్రశాంత్(ఖమ్మం),వి.ప్రికమ్ కుమార్ (పెద్దపల్లి), హైజంప్ జె.ఆనారాధన్ (నారాయణపేట),ఎం. పరమేష్ (నూర్యాపేట), ఎం.ప్రభాకర్ రావు(జయశంకర్ భూపాలపల్లి), టిపుల్ జంప్ లో అభిషేక్(టీటీఏ), ఎర్రోళ్ల తేజ(మెదక్), బి.అంజి(హన్మకొండ),లాంగ్ జంప్ అభిషేక్ (టీఏఏ), ఎర్రోళ్ల తేజ(మెదక్),జి. జయాకేష్(భద్రాద్రి కొత్త గూడెం),(ప్రథమ,ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. ఇక షాట్పుట్లో షేక్ మజీదా పాషా, షేక్ ఆస్తాబ్(ఖమ్మం),మొదటి రెండు స్థానాలు సాధించారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు అవిశ్రాంతంగా పోరాడుతాం

–టీయుడబ్ల్యూజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

రాజన్న సిరిసిల్ల, మే26:(నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల్లో ఐక్యతను పటిష్టపరుస్తూ రాజీలేని పోరాటాలతో వారి హక్కులను పరిరక్షించడమే తమ సంఘం ఏకైక లక్ష్యమని, దాదాపు అరవై ఏండ్లుగా జర్నలిస్టులు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యుజె, ఐజ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు వేములవాడ పట్టణంలోని భీమేశ్వరా గార్డెన్స్ లో జరిగిన టీయూడబ్ల్యూజే సిరిసిల్లా జిల్లా మహాసభకు ఆయన హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీలేని పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన తమ సంఘానికి 60ఏండ్ల పైబడి అనుభవం, సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు జర్నలిస్టుల సంక్షేమాన్ని ఏ ప్రభుత్వం విస్మరించినా పోరాటాల తో తగిన గుణపాఠం చెప్పిన చరిత్ర తమ సంఘానికి ఉందన్నారు.

ఓ వైపు జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతూనే మరోవైపు భావప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నట్లు విరాహత్ అన్నారు.

ప్రస్తుతం జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ తమ సంఘ పోరాట ఫలితమేనన్నారు. రాష్ట్రానికి ప్రెస్ ఆకాడమీని సాధించింది తమ సంఘమేనన్నారు. నేడు రాష్ట్రంలో వేలాది మంది జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఐజేయూ గొడుగు క్రింద దేశంలోనే అతిపెద్ద యూనియన్ గా

టీయూడబ్ల్యుజె గుర్తింపు పొందడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. జర్నలిస్టుల కనీస సౌకర్యాలైన ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య భద్రతా, పిల్లలకు ఉచిత విద్య, వేజ్ బోర్డు అమలు, విశ్రాంత జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలను సాధించుకునేంతవరకు అవిశ్రాంతంగా పోరాడుతామని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.కరుణాకర్ మాట్లాడుతూ, మీడియా విస్తరించడం శుభపరిణామం అయినప్పటికీ దాని ముసుగులో కొన్ని శక్తులు పవిత్రమైన వృత్తికి చెడ్డపేరు తేవడం సహించారనిదన్నారు. అలాంటి శక్తులను అదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే తమ సంఘం స్థాపించిన మెఫీ సంస్థ నుండి జర్నలిస్టులకు నైతిక విలువలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికల మనుగడకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తూ వాటిని కాపాడుకోవాలని కోరారు. దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ అయిలు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చిన్న, చితక జర్నలిస్టు సంఘాలు అవిర్భవించినా, సుదీర్ఘ వర్కింగ్ జర్నలిస్ట్స్ పోరాట చరిత్ర కలిగివున్న టీయూడబ్ల్యూజే–ఐజేయూ సంఘాన్ని జర్నలిస్టులు ఆదరిస్తున్నట్లు చెప్పారు.

ఈ సభకు సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు భద్రాచలం అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి దాసరి దేవేందర్, కోశాధికారి ముత్యం తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా, ఈ మహాసభకు జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 350 మంది జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకొని విజయవంతం చేయడం విశేషం.

టీయుడబ్ల్యూజే (ఐజేయు) నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు



–అధ్యక్షులుగా దండి సంతోష్ కుమార్ ఎన్నిక

రాజన్న సిరిసిల్ల, మే26:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయుడబ్ల్యు (ఐజేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం జరిగాయి. ఇంఫులో అధ్యక్షులుగా దండి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ మజీద్, రాచమడుగు వెంకటేశ్వరరావు, సిహెచ్ జగదీష్ కుమార్, ఆర్ రవీందర్, ఎల్ ప్రసాద్, తడక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కాంభోజ ముత్యం, సంయుక్త కార్యదర్శులుగా పి వేణు కుమార్, బి మధునూదన్, వి అనిల్, కే మహేందర్, ఎం అరుణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సిహెచ్ శ్రీనివాస్, పి శ్రీనివాస్, ఎలిగేటి సూర్య కిరణ్, కే రంజిత్ కుమార్ కోశాధికారిగా గంగు సతీష్,కార్య వర్గ సభ్యులుగా కట్టెల బాబు, సామనపల్లి గణేష్, దీకొండ అశోక్, గౌరి శంకరయ్య, బైరి విటల్, ఏ దేవేందర్, జె రాజేందర్, కూర్మాచలం సత్యనారాయణ, జంగిలి రాజు, సిద్ధోజి ప్రశాంత్, కె రమణయ్య, సిహెచ్ చంద్రశేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అయిలు రమేష్ తెలిపారు.

హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న ఫార్మాలిటికా 2023

హైదరాబాద్, మే26: ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫార్మాలిటికా ఎక్స్‌పో 9వ ఎడిషన్ జూన్ 1వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరగనుంది. భారతదేశంలో ఇన్‌ఫార్మా మార్కెట్‌చే నిర్వహించబడుతున్న ఫార్మాలిటికా భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఔషధ పరిశ్రమలో తాజా పురోగతులు మరియు అవకాశాలను అన్వేషించడానికి పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు మరియు వాటాదారులను ఒకచోట చేర్చుతుంది.

ఈ ఎక్స్‌పో లో 150కి పైగా ప్రముఖ కంపెనీలు మరియు 300+ టాప్–లైన్ బ్రాండ్ లు పాల్గొననున్నాయి .మూడు రోజుల ఎక్స్‌పో ఫార్మా కమ్యూనిటీని 16 దేశాలు మరియు 21 భారతీయ రాష్ట్రాల నుండి దేశీయ మరియు అంతర్జాతీయ సందర్శకుల ను కలిసే వీలు కల్పిస్తుంది. ఈ ఎక్స్‌పో 2023కి ప్రముఖ ప్రభుత్వ సంస్థ ? ఇన్వెస్ట్ తెలంగాణ మరియు బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కర్ణాటక డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వంటి సంఘాలు మద్దతునిస్తున్నాయి. ఫార్మాలిటికా 2023 గురించి ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ, "పూర్తి స్థాయి ఫార్మాస్యూటికల్ ఎకోసిస్టమ్ మరియు పరిశ్రమ వాటాదారులను ఒకచోట చేర్చే ఫార్మాలిటికా ఎక్స్‌పో యొక్క 9వ ఎడిషన్‌ను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రదర్శనకు కీలకమైన ప్రభుత్వ సంస్థ, ఇన్వెస్ట్ తెలంగాణ, మద్దతు ఉంది" "గ్లోబల్ ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో కీలకమైన ప్లేయర్ గా మరియు ప్రపంచవ్యాప్తంగా జనరిక్ ఔషధాల యొక్క అతిపెద్ద సరఫరాదారుగా, భారతదేశం ఆరోగ్య రంగ నిధులలో గణనీయమైన పెరుగుదలను చూసింది. ప్రముఖ ఫార్మాస్యూటికల్ మార్కెట్‌గా అభివృద్ధి చెందుతున్నవేళ, ఫార్మాలిటికా పెరుగుతున్న డిజిటలైజ్డ్ ఎకోసిస్టమ్‌లో ఒక సమగ్ర ప్లాట్‌ఫారమ్‌గా పనిచేయడం తో పాటుగా స్మార్ట్ ఫార్మా సాంకేతిక హబ్‌ల ను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

పాలపిట్ట కథల పోటీ ఫలితాలు

జీవితకాలమంతా సానుకూల భావనలతో, మంచి పక్షాన నిలిచిన అరిశా సత్యనారాయణ – అరిశా ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకాల స్ఫూర్తిని కేంద్రంగా చేసుకొని పాలపిట్ట నిర్వహించిన కథల పోటీకి కథలు పంపించిన రచయితలు, రచయిత్రులందరికీ ధన్యవాదాలు. ఇతివృత్తాల్లో, కథాకథనంలో వైవిధ్యంతో కూడిన కథలు అనేకం ఉన్నాయి. విభిన్న ప్రాంతాలకు చెందిన కథలు వచ్చాయి. ఈ పోటీకి దాదాపు మూడువందలకు పైగా కథలు రావడం తెలుగునాట కథారచన విస్తృతిని తెలియజేస్తున్నది. కథావస్తువులో వైవిధ్యం అపారంగా ఉన్నది. వర్తమాన జీవితంలోని వాస్తవాలను, వాటి వెనుక దాగి వున్న ఘర్షణలను, జీవన సంక్షోభాలను కథలుగా చెప్పడానికి రచయితలు ప్రయత్నించారు. మరీ ముఖ్యంగా మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి కుటుంబాలలోని వైరుధ్యాలను ఇతివృత్తాలుగా స్వీకరించి కథారచన చేయడానికి ప్రాధాన్యమిచ్చారు రచయితలు. పోటీకి నిర్దేశించుకున్న ప్రమాణాలని కేంద్రంగా చేసుకొని, ఎంపిక క్రమాన వచ్చిన కథలని పరిశీలించడమైనది. పలు దఫాలుగా చదివిన తరువాత ఈ పోటీలో గెలుపొందిన కథల, విజేతల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం.

మొదటి బహుమతి: గీతలు చెడిపి... – శాంతినారాయణ

రెండో బహుమతి: తోడు – టి.వి.ఎల్. గాయత్రి

మూడో బహుమతి: ఈతరం కథ – కోటమర్తి రాధా హిమబిందు

ప్రత్యేక బహుమతులు

1. సీతపిన్ని – కృపాకర్ పోతుల,2. మౌనం రాగమైన వేళ! – నాదెళ్ల అనురాధ,3. పగటి చూపు – జడా సుబ్బారావు,4. తోడేళ్ళు – సాగర్ల సత్తయ్య,5. మంచితనం – గన్నవరపు నరసింహమూర్తి

– గుడిపాటి, ఎడిటర్, పాలపిట్ట

ప్రత్యేకమైన హై–ఫ్లో మ్యాక్స్ టెక్నాలజీతో వేగవంతమైన వాటర్–ట్యాంక్ ఫిల్లింగ్‌ను అందించే క్రాంప్టన్ ఉత్పాదన మినీ మాస్టర్ ప్లస్ పంప్.

హైదరాబాద్, మే26: నాణ్యత, విశ్వసనీయత, ఆవిష్కరణలతో విశ్వసనీయమైన వారసత్వాన్ని కలిగిన బ్రాండ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ప్రత్యేకమైన హై–ఫ్లో మ్యాక్స్× టెక్నాలజీతో కూడిన మినీ మాస్టర్ ప్లస్ పంప్‌ను ప్రారంభించింది. తాజా ఉత్పాదన అనేక వినూత్న ఫీచర్లతో వస్తుంది. నీటిని పంపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా సగం సమయంలో వేగంగా వాటర్ ట్యాంక్ నింపేలా చేస్తుంది.నేడు, వినియోగదారులు ఏదైనా ఉత్పత్తిని కొనుగోలు చేసేటప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో మరింత స మాచారం, అవగాహనతో ఉంటున్నారు. భారతీయ కుటుంబాలలో, ప్రత్యేకించి ఉమ్మడి కుటుంబాలలో నివ సించేవారు లేదా బహుళ అంతస్తుల బంగ్లాలలో నివసించేవారు, ట్యాంక్ నింపడంలో చాలా అసౌకర్యాలకు గురవుతుంటారు. అందుకు గణనీయమైన సమయం పడుతుంది. పంపులు వేగంగా నీటి ప్రవాహాన్ని సర ఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి, వేగంగా ట్యాంక్ నిండేలా చేస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని, క్రాం ప్టన్ తన ఉత్పాదన మినీ మాస్టర్ ప్లస్ పంప్‌తో వేగంగా ట్యాంక్ నింపడాన్ని కొత్త స్థాయికి తీసుకువెళ్లింది. సాంకేతికంగా ఉన్నతమైన పంపుల విస్తృత ఉత్పత్తి శ్రేణి వినియోగదారులకు తక్కువ నిర్వహణ ఖర్చులు, అధిక మన్నిక, పనితీరు, డబ్బుకు విలువ, తక్కువ శక్తి వినియోగం వంటి ప్రయోజనాలను అందిస్తుంది.క్రాంప్టన్ మినీ మాస్టర్ ప్లస్ పంప్ వాల్యూట్ కేసింగ్, అడాప్టర్ వంటి కీలకమైన భాగాలపై స్టెయిన్‌లెస్–స్టీల్ షీట్ (ఫ్రా)తో సహా అధునాతన ఫీచర్‌లను కలిగి ఉంది, ఇది తుప్పు పట్టకుండా చేస్తుంది. అవాంతరాలు లేని ఆపరేషన్‌ను అందిస్తుంది. ఇది జామింగ్ లేదా పంప్ వైఫల్యం వంటి సమస్యలను నిర్ధారిస్తుంది, తద్వారా నీటి సాఫీ గా ప్రవహిస్తుంది. అంతేకాకుండా, దీని నిర్మాణం పంపుల హైడ్రాలిక్స్ ను ప్రభావితం చేస్తుంది, తద్వారా అధిక నీటి ఉత్పత్తిని, మెరుగైన పనితీరును అందిస్తుంది. వేగంగా ట్యాంక్ నింపడంలో, తిరుగు లేని వినియోగదారు అనుభవాన్ని సృష్టించడంలో సహాయపడే 4 ముఖ్య లక్షణాలు:– పెద్ద ఇంపెల్లర్ పరిమాణం: నీటి సరఫరా 120% నుండి 200% పెరుగుతుంది, 35%–50% పెద్ద ఇంపెల్లర్ పరిమాణం కారణంగా ట్యాంక్ నింపే సమయం 50% నుండి 60% వరకు తగ్గుతుంది.– శక్తివంతమైన మోటార్: పెద్ద స్టాంపింగ్, సమర్థవంతమైన డిజైన్‌తో కూడిన శక్తివంతమైన మోటా రు 60 నుండి 100% ఎక్కువ శక్తిని అందిస్తుంది, ఇది వేగంగా ట్యాంక్ నింపడంలో సహాయపడు తుంది.– ప్రత్యేక హైడ్రాలిక్ డిజైన్ – హైబ్రిడ్ పంప్ (ఫ్రా ఇన్సర్ట్‌తో) సక్షన్ ఏరియా, ఫ్లో ఏరియాతో సహా హైడ్రాలిక్ ప్రవాహ మార్గం యొక్క ప్రత్యేక డిజైన్ ఫలితంగా తక్కువ ఘర్షణ (నీటి ప్రవాహ నష్టం)తో స్థిరంగా అధిక నీటి విడుదలను అందించడంలో సహాయపడుతుంది.– వారంటీ – రెట్టింపు వారంటీ – 24 నెలలు ఉత్పత్తి ద్వారా అందించబడుతున్న పనితీరు నాణ్యతను నొక్కి చెబుతుంది.క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ (పంప్స్) రజత్ చోప్రా తమ ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి గురించి మాట్లాడుతూ, ''క్రాంప్టన్ మా వినియోగదారుల జీవితానికి విలువను జోడించే ఆవి ష్కరణలను నిలకడగా అందించింది. ఎంతో ముఖ్యమైన వినియోగాల కోసం నిరంతరాయ ప్రవాహాన్ని నిర్ధా రిస్తూ, నీటిని పంపిణీ చేయడంలో పంపులు కీలకంగా ఉంటాయి. మా వినియోగదారు కేంద్రీకృత డిజైన్ విధా నంతో, మా ఫ్లాగ్‌షిప్ సిరీస్‌లో దీర్ఘకాలిక నాణ్యత, ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రతి అవసరానికి అర్థవంత మైన పరిష్కారాలను అందించే బ్రాండ్‌గా, పంప్ ఫిల్లింగ్ సమయాన్ని, ప్రయత్నాన్ని గణనీయంగా తగ్గించ డంలో, వినియోగదారు అనుభవ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడటానికి మా ప్రయత్నం ఇది" అని అన్నారు.

జిల్లా ప్రజల రక్షణే మా ప్రథమ కర్తవ్యం

– హెల్మెట్ రైడ్ లో పాల్గొన్న వారికి హెల్మెట్ అందజేత.
–బైక్ రైడర్స్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి.
– జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్.

సంగారెడ్డి, మే26: (నేటినిజం ప్రతినిధి):హెల్మెట్ రైడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారము నాడు ఉదయం 7 గంటలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి దొడ్డి కొమరయ్య విగ్రహం వరకు సుమారు 200 మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అధితి జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిచారు. ఈ సందర్భంగా హోప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు స్పాన్సర్ చేసిన హెల్మెట్ లను బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి బాహుకరించారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మీటింగ్ లో ఎస్పీ గారు జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ మరియు హోప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన హెల్మెట్ రైడ్ కార్యక్రమంలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ రోజుల్లో అత్యాధునిక సాంకేతికతతో అధిక స్పీడ్ తో వెళ్ళగల బైక్ లు మార్కెట్ లలో అందుబాటు ఉన్నాయని, యువత ఎక్కువ అధిక స్పీడ్తో వెళ్ళే వాహనాల వైపు మొగ్గు చూపుతూన్నారు. అధిక స్పీడ్ తో వెళుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక రకాల రోడ్డు ప్రమాదాలకు గురౌతు శాశ్వత అంగవైకల్యం లేదా ప్రాణాలు కొల్పవడం జరుగురుంది. వేగం కన్నా ప్రాణాలే గొప్ప అని తెలుసుకోవాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన క్రాఫ్ చెడిపోతుందనో లేదా బట్టతల వస్తుందనో హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలే కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల బాగుంటేనే జుట్టయినా, శరీర అందమైన కావున అలాంటి తలను రక్షించుకోవలసిన బాధ్యత మనపైనే ఉందని గుర్తు చేశారు. బైక్ డ్రైవ్ చేసే వారితో సహ బైక్ పైన వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అన్నారు. హెల్మెట్ ధరించడం వలన 49% ప్రాణ నష్టాన్ని, 69% అంగవైకల్యాన్ని తగ్గించవచ్చు అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు యాక్సిడెంట్స్ లలో 70% మంది హెల్మెట్ ధరించలేక పోవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ముందు మనం పాటించిన తరువాతే ఇతరులకు చెప్పాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలుంటాయన్నారు.

ఈ సందర్భంగా హోప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మూర్తి గారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తరువాత చికిత్స చేయడం కంటే, ప్రమాదాన్ని ముందే అరికట్టాలన్న ఉద్దేశ్యంతో వారు ఉచితంగా హెల్మెట్ అందించారని, హెల్మెట్ ధరించలేకపోవడం వలన జరిగే రోడ్డు ప్రమాదాలగురించి అవగాహన కల్పించాలన్న వారి సంకల్పం గొప్పదన్నారు. ఈ సందర్భంగా హోప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి. ఉషావిశ్వనాథ్ , సంగారెడ్డి డి.ఎస్.పి బి.రవీంద్రారెడ్డి, సి.ఐలు శివలింగం, శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ సి.ఐ. బి.రాజు, హోప్ హాస్పిటల్ సిబ్బంది మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫారెస్ట్ బయోడైవర్సిటీ, తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ మధ్య ఒప్పందం

హైదరాబాద్ మే 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత అటవీ పరిశోధన, విద్యా మండలి డెహ్రాడూన్, తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ– దూలపల్లి కలిసి పనిచేసేందుకు నిర్ణయించాయి. అటవీ సంబంధిత విషయాలపై అధ్యయనం, సిబ్బంది శిక్షణ లో కలిసి పనిచేసేందుకు ఈ రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. కార్యక్రమానికి అటవీ పరిశోధన, విద్యా మండలి డైరెక్టర్ జనరల్ ఏ.ఎస్. రావత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అటవీ పరిశోధన, విద్యా మండలి నేతృత్వంలో హైదరాబాద్ కేంద్రంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ పనిచేస్తోంది. అటవీ పరిరక్షణ విధానాలు, నేల మరియు తేమ పరిరక్షణ, అటవీ చెట్ల జాతుల అభివృద్ధి, వృక్షాలకు వచ్చే చెదలు– వ్యాధుల నివారణ, ఆధునిక పద్ధతుల ద్వారా సిబ్బంది శిక్షణపై